## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:220 | శనివారం మార్చి 07, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఈ యుద్ధం ముగిసేదెలా ?



పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది. మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఏంజరగబోతుందో అన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది. తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది. ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయం లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్ని భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు.

పేజి 2లో ▶






## యుద్ధం మొదలైనప్పటినుంచి..
## 200 మంది చిన్నారులు మృతి



అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. యుద్ధం కారణంగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. వారిలో చిన్నారులు కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం మొదలైన నాటినుంచి దాదాపు 200 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని తాజాగా యునిసెఫ్ పేర్కొంది. ఇందులో అత్యధికంగా ఇరాన్ లో 181 మంది మరణించినట్లు వెల్లడించింది. లెబనాన్‌లో (7), ఇజ్రాయెల్ (3), కువైట్(1)లో మృతి చెందినట్లు తెలిపింది. యుద్ధాలు పిల్లలు ప్రారంభించరు.. కానీ, మూల్యం మాత్రం చెల్లిస్తున్నారు అని వ్యాఖ్యానించింది. పేజి 2లో ▶

# మూసీ చుట్టూ నైట్ టూరిజం: సీఎం రేవంత్‌రెడ్డి

• నైట్ టూరిజం అభివృద్ధి: మూసీ పరివాహక ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, అక్కడ వ్యాపార అవకాశాలతో పాటు నైట్ టూరిజం (రాత్రివేళ పర్యాటకం) అభివృద్ధి చేస్తామని సీఎం ప్రకటించారు.



రంగారెడ్డి: మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. “నేను సీఎం అయిన తర్వాత రేషన్ కార్డు ఇచ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలి. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా” అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ

• బాధ్యతలు స్వీకరించిన రవిచంద్ర

టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రికుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

## విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: మిత్రుడి కోసం చివరి ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని, నేను కూడా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.. పేజి 2లో ▶



విద్యపై ప్రత్యేక దృష్టి: పేదలకు ప్రభుత్వం ఇవ్వగలిగే అసలైన ఆస్తి చదువు మాత్రమేనని, అందుకే విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని సీఎం ప్రకటించారు.

## రోజుకో గంట వెచ్చిస్తే..
### ఆరోగ్యం మీ వెంటే: మంత్రి జూపల్లి



ఆదిలాబాద్ కలెక్టరేట్: ఎంత బిజీగా ఉన్నా రోజుకో గంట వెచ్చిస్తూ నడక, వ్యాయామం చేయగలిగితే ఆరోగ్యంగా ఉండొచ్చని రోగాలు దరిచేరే అవకాశం తక్కువని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజలకు సూచించారు. మంత్రి జూపల్లి శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. తొలుత నెరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ‘ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక’లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభించారు. ఆ తర్వాత కలెక్టరేట్ సమావేశ మందిరానికి చేరుకుని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్మల్, మంచిర్యాల,

2 లో

## మండలిలో ప్రతిపక్ష నేత బొత్సకు అస్వస్థత



2లో..

## శంషాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు 12 విమానాలు రద్దు



హైదరాబాద్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో విమానాల రద్దు కొనసాగుతోంది. శంషాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన 12 విమానాలు రద్దయ్యాయి. అదే సమయంలో గల్ఫ్ దేశాల నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మరో 12 విమానాలు కూడా రద్దయ్యాయి. ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన, వెళ్లాల్సిన విమానాలు రద్దు అయినట్లు అధికారులు తెలిపారు.

## ‘తిరువూరు’ వివాదాలు
### ముగిసిపోయినట్లే: ఎమ్మెల్యే కొలికపూడి



2లో..

## వైకాపా ఆర్థిక విధ్వంసంతో ఏపీ 30 ఏళ్లు వెనక్కి: పవన్



అమరావతి: వైకాపా ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై శాసనసభలో ఆయన మాట్లాడారు. “గత ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల మేర అప్పులు మాపై ఉంచి వెళ్లింది. రూ.35 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. మేము రూ.25 వేల కోట్ల బిల్లులు చెల్లించాం.

## లైకుల కోసం లైఫ్ రిస్క్ చేయొద్దు: సీపీ సజ్జనార్



హైదరాబాద్: లైకుల కోసం లైఫ్ రిస్క్ చేయొద్దని యువతకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హితవు పలికారు. కదులుతున్న రైలు నుంచి వేలాడుతూ రీల్ చేస్తుండగా స్తంభం ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. ఆ వీడియోను ‘ఎక్స్’లో పోస్టు చేసి సజ్జనార్ హెచ్చరించారు. పేజి 2లో ▶

# వీడని వలసవాద మనో బంధాలు!

కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలలో పేర్ల మార్పు, విగ్రహ ప్రతిష్ఠాపన ప్రాధాన్యం పొందుతున్నాయి. ప్రతి నెలా కాకపోయినా మూడు నాలుగు నెలలకోసారి ఒక నగరం లేదా ఒక రోడ్డు పేరు మార్పును ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. హిందీ భాషలో ఉన్న పేరుతో ఒక కొత్త చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టడమో లేదా ఆమోదించడమో జరుగుతోంది. ఎక్కడో ఒకచోట ఒక కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోంది. వలస పాలన అవశేషాలను తొలగించడం లేదా మొగల్ చరిత్ర గుర్తులను తీసివేయడం పేరిట ఇవన్నీ జరుగుతున్నాయి.పది రోజుల క్రితం రాష్ట్రపతి భవన్ ఆవరణలో ఎడ్విన్ లూట్యెన్స్ విగ్రహం స్థానంలో సి.రాజగోపాలాచారి ప్రతిమ నేర్పాటు చేశారు. న్యూఢిల్లీ నగర నిర్మాణ శిల్పి లూట్యెన్స్. రాజాజీగా సుప్రసిద్ధుడైన చక్రవర్తుల రాజగోపాలాచారి భారతదేశ చిట్టచివరి గవర్నర్--జనరల్, ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి, ముఖ్యంగా మహాత్మాగాంధీ 'మనస్సాక్షి సంరక్షకుడు' (జశీఅ-ంఎఱవఅషవ నెవవజూవతీ)గా సువిఖ్యాతుడు. 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో గౌరవించింది. రాష్ట్రపతి భవన్ ఆవరణలో రాజాజీ విగ్రహ ప్రతిష్ఠాపన ఆయన సమున్నత చరిత్రను జాతి జ్ఞాపకం చేసుకుంటున్న తీరుకు ఒక ఉదాత్త తార్కాణం. ఈ సంస్మరణను, ఎలా భావిస్తున్నారు అనేదే సమస్య. జాతీయవాద సంబంధితమైనదని వివరిస్తున్నప్పటికీ వలసవాద పాలన దుష్ప్రభావాల నుంచి విముక్తి సాధనకు అదొక స్ఫూర్తిదాయక చిహ్నమని ఘంటాపథంగా చెప్పారు ప్రతిష్ఠాపకులు. రాష్ట్రపతి భవన్‌లో ఆ సౌధ వాస్తు శిల్పి లూట్యెన్స్ ప్రతిమను తొలగించడంపై సహజంగానే సణుగుడు విన్పించింది. కొంతమంది తీవ్ర విమర్శలూ చేశారు. అయితే ఆ విమర్శలు, ఆక్షేపణలు జాతి వ్యతిరేకమైనవని, వలసవాద బానిసత్వానికి గుర్తులని సామాజిక మాధ్యమాలలో పలువురు ధ్వజమెత్తారు. లూట్యెన్స్ న్యూఢిల్లీ నగర నిర్మాణశిల్పి కదా అని అన్నప్పుడు భారతీయుల గురించి ఆయన అభిప్రాయాలను ఏకరువు పెడుతూ న్యూఢిల్లీ వాస్తుశిల్పి ఒక జాత్యహంకారవాది అని వర్తమాన జాతీయవాద ధోరణులను సమర్థించేవారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లెక్కన, గతించిన కాలంలోని మన నాయకులు ఎంతమంది విశాల, మానవతా భావాల పరీక్షలో నెగ్గుతారు?అదలా ఉంచితే స్వాతంత్ర్యానంతర, ముఖ్యంగా మన వర్తమాన నాయకుల వలసవాద వ్యతిరేకతను నిశితంగా చూడవలసిన అవసరమున్నది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వ చారిత్రక దృక్పథం, విధాన నిర్ణయాలు, సాంస్కృతిక ఆసక్తులు, ప్రతిపాదిత చట్టాలు, ఆర్థిక అజెండా... అన్నీ వలస పాలకుల విధానాలు, వ్యూహాలు, పద్ధతులకు అనుగుణంగా ఉన్నవే.వలసవాదం విషయంలో బయటి మనిషి వర్సెస్ లోపలి మనిషి అంటే విదేశీయులు వర్సెస్ దేశీయులు అన్న వాదన సహేతుకమైనది కాదు. ఎందుకంటే వలసవాదులు ఎవరు (దేశీయులా, విదేశీయులా) అన్న ప్రశ్న వలసవాదం నిజమైన స్వభావాన్ని అర్థం చేసుకునేందుకు తోడ్పడదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఆ ప్రశ్న వలసవాదం నిజస్వభావాన్ని కప్పిపుచ్చుతుంది. వలసవాదం ఒక సాంస్కృతిక--ఆర్థిక వ్యవస్థ. ప్రజలను సంపూర్ణంగా నియంత్రించే వ్యవస్థ. అవసరమైతే వారిని పూర్తిగా కకావికలు చేయగల శక్తిమంతమైన అధికార వ్యవస్థ. వలసవాదం ప్రజలకు ప్రాథమిక హక్కులను నిరాకరిస్తుంది. శిక్షా స్మృతి, నేర విచారణా స్మృతి మొదలైన వలస పాలకుల కాలం నాటి చట్టాల స్థానంలో 2023లో భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలను తీసుకువచ్చారు. అయితే ఆ చట్టాలలో మార్పులు సారహీనమైనవని న్యాయశాస్త్ర కోవిదులు కొట్టివేశారు. ఈ సంహితలలోని కొన్ని కొత్త నిబంధనలు వలస పాలనా కాలం నాటి చట్టాలలోని నిబంధనల కంటే కూడా ప్రగతి నిరోధకమైనవని వారు స్పష్టంగా ఎత్తి చూపారు. చట్టాల పేర్లు మార్చారు కానీ ఆ పేర్ల మార్పుతో పాటు రాజ్య వ్యవస్థలో, పౌరుల మధ్య సంబంధాలలో మార్పేమీ రాలేదు.ఇటీవల న్యూఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్--2026 వద్ద ప్రధానమంత్రికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అర్ధనగ్న నిరసన ప్రదర్శననే చూడండి. కాంగ్రెస్ కార్యకర్తల తీరు ఎలా ఉన్నప్పటికీ వారి నిరసన జాతి ప్రయోజనాలకు ఏ విధంగానూ వ్యతిరేకమైనది కాదు, దేశ ప్రతిష్ఠకు భంగకరమైనది కానే కాదు. ప్రజలు ఆగ్రహావేశాలతో నిర్వహించే నిరసన ప్రదర్శనలకు వలస పాలకులు, నిరంకుశ ప్రభుత్వాలు మాత్రమే భయపడతాయి. ఏఐ సదస్సు వద్ద నిరసన ప్రదర్శన కారణంగా అరెస్టయిన కాంగ్రెస్ కార్యకర్తలలో కొంత మంది ఇప్పటికీ జైలులోనే ఉన్నారు. వారికి బెయిల్ మంజూరు చేసేందుకు కోర్టు ఆమోదించడం లేదు.ఇరుగుపొరుగువారి భూములలోకి ప్రవేశించడం, వాటిని స్వాధీనం చేసుకోవడం, అక్కడి చెట్టూ చేమా, కొండా కోనా, వాగు, వంక, నదిని, మరీ ముఖ్యంగా తోటి పౌరుల జీవనరీతులను ధ్వంసం చేయడం... ఇదంతా ఊరి ప్రజల శ్రేయస్సుకు, దేశ ప్రయోజనాలకు అని గంభీరంగా చెప్పడమనేది వలసవాద--పెట్టుబడిదారీ వ్యవస్థల మరో కుతంత్రం. గ్రేట్ నికోబార్ దీవిలో ఇప్పుడు జరుగుతున్నది కూడా ఇదే సుమా! ఆ దీవిలో, 130 చదరపు కిలోమీటర్ల అటవీ భూమితో సహా 166 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలోని భూములలో పర్యావరణాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు. ప్రభుత్వం ఈ నిర్వాకాన్ని చేసిన తీరు పూర్తిగా-- అవును, ఎటువంటి మినహాయింపు లేకుండా, వలసపాలనా సంబంధితమైనదే. నిజమే, గ్రేట్ నికోబార్ మన భారత్‌లో భాగమే. అయితే ఆ దీవి, అక్కడి ప్రజలు ప్రభుత్వాల సంరక్షణలో ఉంటూ వచ్చారు. వారికి రక్షణ కల్పించడమంటే వారి జీవనరీతులు, పర్యావరణాన్ని అర్థం చేసుకోవలసిన అవసరమున్నది. ఈ వాస్తవాన్ని విస్మరించి పర్యావరణాన్ని సామాజిక జీవనరీతులను నిర్మూలించడం వలసవాద క్రూరత్వం కాక మరేమిటి? గ్రేట్ నికోబార్ ప్రజలకు మనం బయటి మనుషులమే. వారి భూభాగాలను స్వాధీనం చేసుకున్న వలసకారులమే.భారత ప్రజలను కుల మతాలు, ఇతర సంకుచిత అంతరాల ప్రాతిపదికన విడదీయడమే వలస పాలకుల అజెండాగా సదా ఉండేది. మతం పేరిట హిందువులు, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించారు. ఉభయ మతస్థులూ సామరస్యపూర్వకంగా తమ విభేదాలను పరిష్కరించుకోవడానికి వీలు లేకుండా చేశారు. ఇందుకుగాను ఒకరిపై ఒకరికి విద్వేషాలు పుట్టే విధంగా చరిత్రలు రాశారు. హిందువులు, ముస్లింలు ఒకరితో ఒకరు పోరాడుకున్నప్పుడు వలస పాలకులు పరమానందభరితులయ్యారు. ప్రస్తుత పాలకుల ప్రోత్సాహంతో చరిత్రను తిరగరాస్తున్న తీరుతెన్నులు మత సామరస్యానికి దోహదం చేసేవిగా

## జడ్పిటిసి కుమార్తె వివాహంలో నూతన దంపతులను ఆశీర్వదించిన జిల్లా టిడిపి లీడర్స్.

జన సముద్రం న్యూస్ మార్చ్ 6 బ్యూరో చీఫ్





విఆర్ పురం మండలం జడ్పిటిసి ఆళ్ల రంగారెడ్డి కుమార్తె వివాహానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించిన సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు ఎటపాకమాజీ మండలప్రెసిడెంట్ పుట్టి. రమేష్ బాబు విఆర్ పురం పూర్వమండల ప్రెసిడెంట్ ఆచంట. శ్రీనివాసరావు, తెలుగు యువత నేత వలజాల. శ్రీకాంత్, మల్లికార్జున్, డాన్ మొదలగు వారు నూతనవధూవరులను ఆశీర్వదిం చారు.

# 'తిరువూరు' వివాదాలు ముగిసిపోయినట్లే: ఎమ్మెల్యే కొలికపూడి

మొదటిపేజీ తరువాయి

అమరావతి: 'తిరువూరు' వివాదాలు ముగిసిపోయినట్లేనని, గతం గతః అని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. అసెంబ్లీ లాబీలో ఏపీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆయన కలిశారు. నియోజకవర్గంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు, ఎంపీ కేశినేని చిన్నితో వివాదంపై చర్చించారు. కొలికపూడికి తాను చెప్పాల్సింది చెప్పానని పల్లా తెలిపారు.

తన నియోజకవర్గంలో ఎంపీకి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తానని, ఆయన నుంచి కూడా అదే ఆశిస్తానని కొలికపూడి అన్నారు. తన చర్యలు పార్టీకి ఇబ్బంది కలిగించినందుకు చింతిస్తున్నానని, ఇకపై పునరావృతం కాకుండా జాగ్రత్తపడతానని తెలిపారు. ఇకపై ఏ సమస్య ఉన్నా జోనల్ కో ఆర్డినేటర్, జిల్లా పార్టీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాజకీయాల కోసం కులం కార్డు తీయడం తన అభిమతం కాదని స్పష్టం చేశారు. ఈ విధానానికి తాను పూర్తి వ్యతిరేకినన్నారు. తన చుట్టూ ఉన్న ఒకరిద్దరు, ఎంపీ చుట్టూ ఉన్న ఒకరిద్దరి వల్ల ఇప్పటి వరకు సమస్యలు వచ్చి ఉండొచ్చుని, తన వైపు నుంచి అలాంటి సమస్యలు ఇకపై పునరావృతం కావని స్పష్టం చేశారు.

# వైకాపా ఆర్థిక విధ్వంసంతో ఏపీ 30 ఏళ్లు వెనక్కి: పవన్

మొదటిపేజీ తరువాయి

వైకాపా ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నిధులు నిరుపయోగమయ్యాయి" అని అన్నారు.

"జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఈ పథకానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. న్యాయశాఖకు కూటమి ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా కోర్టు భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి" అని పవన్ అన్నారు. వైకాపాలోని కొందరు ఇష్టం వచ్చినట్లు తిట్టి కులం వెనుక దాక్కుంటున్నారని పవన్ ఆరోపించారు.

# లైకుల కోసం లైఫ్ రిస్క్ చేయొద్దు: సీపీ సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

"సోషల్ మీడియాలో వైరల్ కావాలని యువత స్టంట్లు చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. నడుస్తున్న రైలుకు వేలాడుతూ వీడియోలు తీయడం ప్రమాదకరం. లైకులు, వ్యూస్ కోసం ప్రాణాలను పణంగా పెట్టొద్దు. ప్రమాదకరమైన స్టంట్లు చేస్తే ప్రాణాలు కోల్పోక తప్పదు. ఇంట్లో ఎదురుచూస్తున్న కుటుంబం గురించి ఒక్కసారి ఆలోచించాలి" అని సజ్జనార్ హితవు పలికారు.

# విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మాదిగ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళావేదికలో సీఎంకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం కాబట్టే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు.

" మీ లక్ష్యాన్ని సాధించడానికి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడారు. ప్రజాజీవితంలోకి వచ్చినప్పటి నుంచి మీ సమస్యను చూస్తూనే ఉన్నాను. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. అన్ని సమస్యలకు వర్గీకరణ పరిష్కారం కాకపోవచ్చు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునేవారిని మీరే నిలువరించాలి. బాధ్యతతో వ్యవహరిస్తే మీ జాతికి న్యాయం జరుగుతుంది.

ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండొద్దు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. మీరు పన్నులు సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుంది. పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. చదువు ఒక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి. విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రభుత్వ ప్రణాళికలను అమలు చేసేది మీరే. భవిష్యత్‌లో మీ హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం. గత ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు, చేప పిల్లలు ఇచ్చింది. కానీ, చెప్పులు కుట్టే ఈ జాతి ప్రజలు డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



రాయదుర్గం గ్రామీణం: అనంతపురం జిల్లా రాయదుర్గంలోని ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజీ నిర్మాణానికి రూ.4 కోట్లు, కణేకల్లు సబ్ మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.2.50 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడ్ని కోరారు. మిర్చి, శనగలు, చింతపండు, కందులు తదితర వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి.. నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ప్రభుత్వ మార్కెట్ యార్డు ఛైర్మన్ యు. హనుమంతరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఈ యుద్ధం ముగిసేదెలా ?

మొదటిపేజీ తరువాయి

మరోవైపు హర్మూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

# యుద్ధం మొదలైనప్పటినుంచి.. 200 మంది చిన్నారులు మృతి

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఇప్పటికే చిన్నారులపై ఆందోళనకర ప్రభావాన్ని చూపిందని పేర్కొంది. ఇదిలాఉండగా.. అమెరికా- ఇజ్రాయెల్ తొలిరోజు ఆపరేషన్‌లో ఇరాన్‌లోని మినాబ్‌లో ఉన్న ఓ బాలికల పాఠశాలపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 160 మందికి పైగా విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తెలిపింది. ఈ దాడిపై తాజాగా యూఎస్ దళాలు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు యూఎస్ అధికారులు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

# ఏపీలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ప్రోత్సహిస్తాం:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల వివరాలు, ఈఎంసీలో పరిశ్రమలకు ఇప్పటికే కేటాయించిన భూ విస్తీర్ణం, ఖాళీగా ఉన్న భూ విస్తీర్ణంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో మూడు ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు. ఏపీలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉంది కాబట్టే... ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని, ఎలక్ట్రానిక్ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాలని కేంద్రం కూడా ప్రోత్సహిస్తోందన్నారు. ఇందులో భాగంగా విశాఖలో ఏసిప్ (ూూూ్రూ)అనే సంస్థకు భూములు కేటాయించినట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని, చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే.. యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

# మండలిలో ప్రతిపక్ష నేత బొత్సకు అస్వస్థత

మొదటిపేజీ తరువాయి

అమరావతి: శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. సభలో ప్రసంగిస్తూ ఇబ్బందిపడటంతో అక్కడి అధికారులు అత్యవసరంగా అసెంబ్లీకి వైద్యులను పిలిపించారు. పరీక్షించిన వైద్యులు.. బీపీలో హెచ్చుతగ్గుల వల్లే అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. వైద్యుల సూచన మేరకు బొత్స ఇంటికి బయల్దేరారు. సభలో ప్రసంగించేటప్పుడు పరిస్థితిని గమనించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయన్ను విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించే అవకాశం ఉంది.

# రోజుకో గంట వెచ్చిస్తే.. ఆరోగ్యం మీ వెంటే: మంత్రి జూపల్లి



మొదటిపేజీ తరువాయి

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లకు 99 రోజుల పాటు కొనసాగే 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమ అమలుపై దిశానిర్దేశం చేశారు. సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వారం రోజుల్లో ఆయా సమస్యలపై సమగ్ర నివేదిక రూపొందించి అందజేయాలని ఆదేశించారు. సమీక్షలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌తో పాటు ఆదిలాబాద్, బోథ్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి,

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 6, 2026:**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్.పి. అఖిల్ మహాజన్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు ఇతర అధికారులతో కలిసి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, రెవెన్యూ మినహా 15 రోజుల కంటే ఎక్కువగా ఎటువంటి ఫైల్ పెండింగ్ ఉండకూడదని, ప్రతి కలెక్టరేట్, రెవెన్యూ, తహసిల్దార్ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్ సంబంధిత రిజిస్టర్ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి నివేదిక సమర్పించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల అసెస్మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, త్రాగునీటి పంపిణీ పై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. కలెక్టర్లు విద్య, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా సక్రమంగా చర్యలు తీసుకోవాలని, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోని సిఎంఆర్ డెలివరీ బకాయిలు ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులకు జిల్లా స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సరైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. జిల్లా వారిగా, శాఖల వారీగా పైన పేర్కొన్న అంశాలకు సంబంధించిన నివేదిక సిద్ధం చేసి ఉంచాలని, జిల్లా స్థాయిలో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సిద్ధంగా ఉండాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,మాట్లాడుతూ 99 రోజులకు గాను ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈరోజు నుంచి పారిశుధ్య ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఈ- ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని, భూభారతిలో దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో వివిధ స్థాయిలలో ఉన్న భవనాలు నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటికి సంబంధించి నెలకొన్న చిన్న సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, అమృత్ కి సంబంధించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు దశల వారీగా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగిందని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గూడూరి, శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారాయణపూర్ గ్రామంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**●సర్పంచ్ పుల్లూరి శ్రీధరరావు చేతుల మీదుగా**



**ఎల్కతుర్తి, మార్చి 06 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వీరనారాయణపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం గ్రామ పంచాయతీ ఆవరణలో కల్యాణ లక్ష్మి పథకం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధరరావు చేతుల మీదుగా అర్హులైన మహిళలకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లూరి శ్రీధరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉప యోగకరమని తెలిపారు. పేద కుటుంబాలకు చెందిన అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా తోడ్పడేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం వల్ల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతోందని అన్నారు. సమాజంలో మహిళలకు గౌరవ స్థానం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ దాడి

**●జిహెచ్ఎంసి రిటైర్డ్ ఉద్యోగిని లంచం అడిగిన ఆడిట్ అధికారి**
**●ఏసీబీని ఆశ్రయించిన రిటైర్డ్ ఉద్యోగి ఆంజనేయులు**
**●35 వేల లంచం తీసుకుంటు అడ్డంగా బుక్కైనా సంతోష్**



**హైదరాబాద్ జనసముద్రం న్యూస్ :**

సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడిలో ఆడిట్ అధికారి సంతోష్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. రూ.35 వేల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయంలో పనిచేసి రిటైర్ అయిన ఆంజనేయులు తన రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బకాయి డబ్బుల విషయంగా గత ఆరు నెలలుగా కార్యాలయానికి తిరుగుతున్నట్లు తెలిపారు.. అయితే తన పని చేయాలంటే రూ.40 వేల లంచం ఇవ్వాలని ఆడిట్ అధికారి సంతోష్ డిమాండ్ చేసినట్లు ఆంజనేయులు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏసీబీ అధికారులు ముందస్తుగా ప్రణాళిక రూపొందించి ట్రాప్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆంజనేయులు రూ.35 వేల లంచం అందజేస్తుండగా సంతోష్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుబడిన అధికారి వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు అతనిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అవినీతికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.

# భద్రాచలంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ జయంతి వేడుకలు.





**జనసముద్రం న్యూస్ మార్చ్ 6 బ్యూరో చీఫ్ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణ జనుముడు,

బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ వారి అడుగుజాడ లో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనం లో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా ఉత్సవ కమిటీ భద్రాచలం నియోజకవర్గ ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి ఐటీడీఏ పీవో బి. రాహుల్ బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయ పరకారం ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం కలసి కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ, గురునానక్ ,గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఈ విధంగా పాటుపడ్డా రో, బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి సంత్ సేవా లాల్ మహారాజ్ ఎనలేని కృషి చేశారని పివో రాహుల్ తెలిపారు. బ్రిటిష్ కాలంలో కూడా మతమార్పిడులను వ్యతిరేకించిన మహనీయుడనీ ఆ మహనీయుని బాటలో బంజారా లు నడుచుకోవాలని వక్తలు తెలిపారు. ముందుగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివ నాయక్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పి వి టి జి అధికారి గన్యా ,బంజారా సంఘం నాయకులు భూక్యా రంగా, లకావత్ వెంకటేశ్వర్లు, బన్సీలాల్, మోహన్ లాల్, గోవింద్, భూక్యా రంజిత్, రాందాస్, భూక్య సాయి కౌశిక్, , నాగులు, వంకుదోత్ కృష్ణ, బిక్ష, సైదులు, శీతల నాయక్, రాందాస్, మోహన్ నాయక్, కోటి, జుంకీలాల్, సీతయ్య నాయక్, మదన్ నాయక్, మదర్, బంసిలాల్ ,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంజారా సోదరులు, సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా లో ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ



**వెల్దండ,మార్చి,07( జనసముద్రం న్యూస్)**

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు,విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు, వంటలకు నాణ్యమైన వస్తువులు వాడాలని అన్నారు, అలాగే సైజు తక్కువగా ఉన్న గుడ్లు ఎందుకు రిటన్ చేయడం లేదని ఆరాతీశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్తీక్ కుమార్,ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 6:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో జిల్లా స్థాయి “వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్” కార్యక్రమం శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్గా డాక్టర్ ఎం. కుమారస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, అసోసియేట్ ప్రొఫెసర్, రసాయన శాస్త్ర విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని “ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు -- భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు” అనే అంశంపై తమ ఉపన్యాసాలను అందించారు. ఈ ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో ఇదే అంశంపై ఉపన్యాసం ఇవ్వడానికి అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమాన్ని మై భారత్ పోర్టల్ సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా ఏం. గోపాల్ (రిటైర్డ్ ప్రిన్సిపల్, డిగ్రీ కళాశాల బెల్లంపల్లి), జి. శ్రీనివాస్ (అడ్వకేట్, బెల్లంపల్లి), ఎస్. కమలాకర్



(అధ్యాపకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల చెన్నూరు), లెఫ్టినెంట్ భుక్య తిరుపతి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖని), డాక్టర్ ఎస్. హరీష్ కుమార్ (అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల) వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఆర్. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కాకతీయ యూనివర్సిటీ వరంగల్, కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ డా. కె. రాజయ్య , వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు హాజరయ్యారు. జిల్లా స్థాయిలో ఐదుగురు విజేతలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి పంపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వల్లభపూర్ గ్రామ పశువైద్యశాల ఆవరణలో మద్యం సేవిస్తున్న గుర్తుతెలియని వ్యక్తులు -- చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్





**ఎల్కతుర్తి, మార్చి 06 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి సమీపంలోని వల్లభపూర్ గ్రామంలో ఉన్న గ్రామీణ పశువైద్యశాల ఆవరణలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ బీర్ సీసాలు, మద్యం బాటిళ్లు అక్కడే పడేస్తున్న ఘటనలు గ్రామస్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. గ్రామస్థుల వివరాల ప్రకారం రాత్రి వేళల్లో మాత్రమే కాకుండా మధ్యాహ్న సమయంలో కూడా అక్కడికి వచ్చి మద్యం సేవించి ఖాళీ బాటిళ్లను పశువైద్యశాల ముందు చుట్టుపక్కల ప్రాంతాల్లో పడేస్తున్నారు. కొన్నిసార్లు బీర్ సీసాలను పగలగొట్టి రోడ్డుపై వేయడంతో అక్కడికి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పశువైద్యశాల సమీపంలోని వాటర్ ప్లాంట్ వద్ద కూడా గాజు సీసాలు చెల్లాచెదురుగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా పశువైద్యశాల పక్కనే ఉన్న శివాలయానికి వెళ్లే దారిలో గాజు సీసాల ముక్కలు పడిపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆ దారిలో నడిచే సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి స్పందించి అక్కడ మద్యం సేవిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అవసరమైతే పోలీస్ స్టేషన్ సహకారంతో అక్కడ పర్యవేక్షణ పెంచి ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామంలోని ప్రజా ప్రదేశాలను అపవిత్రం చేయకుండా, దేవాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఈ దుమ్ముతో సావటం కాయం....!

●పచ్చని పంటచేలు దుమ్ముతో పూర్తిగా నాశనం....

●దుమ్ముతో నిండిన జాడుతిని పాడి గేదెలు ఆవులు చస్తున్నాయి..

●అమ్మగారి పల్లి గ్రామంలో అనుమతులు లేని ఇసుక ర్యాంపు నిర్వహణ...

●పూర్తిగా రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే అంటూ...

●రైతులు,గ్రామస్తులు తీవ్ర ఆందోళన...





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
అశ్వాపురం మండలంలోని అమ్మగారి పల్లి గ్రామంలో గల రైతులు, గ్రామస్తుల పరిస్థితి అనుమతులు లేని ఇసుక ర్యాంపు నిర్వహణ కారణంగా దయనీయంగా మారింది.పగలు రాత్రి తేడా లేకుండా అక్రమంగా ఇసుకను అమ్మవారి పల్లి రైతుల పొలాల మీదుగా ట్రాక్టర్లలో పదుల సంఖ్యలో తరలిస్తుండడంతో వాటి నుండి వెలువడే దుమ్ము ధూళితో పంట పొలాలు నాశనం అవుతున్నాయని, దుమ్ముతో నిండిన జాడుతిని పశువులు పాడి గేదెలు ఆవులు చనిపోతున్నాయి అని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ శాఖ అనుమతులు లేకపోవడంతో ప్రభుత్వానికి ఎటువంటి ఫీజు, రాయల్టీ చెల్లించకుండా అనాధికారిక ఇసుక ర్యాంపు నిర్వహిస్తుండడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. రెవిన్యూ అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతోనే, అమ్మగారిపల్లి గ్రామంలో ఎటువంటి భయం లేకుండా పట్టపగలే అక్రమ ఇసుక దందా యదేచ్ఛగా నిర్వహిస్తున్నారని గ్రామస్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను మా పొలాల గుండా తరలిస్తున్నారని అనేకసార్లు రెవెన్యూ సిబ్బందికి తెలియజేసిన చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.అర్థ రాత్రులు అపరాత్రులు అనే తేడా లేకుండా ఇసుకను యదేచ్ఛగా అక్రమంగా తరలిస్తుండడంతో మా గ్రామం మొత్తం దుమ్ముతో నిండిపోయిందని రాత్రులు ఇసుక ట్రాక్టర్ల శబ్దాలతో నిద్ర పట్టడం లేదని, ఇసుక ట్రాక్టర్ల నుండి వెలువడే దుమ్ము కారణంగా అనారోగ్యానికి గురవుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చని చేలు ఈ మాయదారి దుమ్ము కారణంగా ఎదుగు పొదుగ లేకుండా ఎండిపోతున్నాయని పశువులకు జాడువేస్తే అవి తిని అనారోగ్యానికి గురై చస్తున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు. అనుమతులు లేకుండా మా గ్రామం గుండా వెళుతున్న ఇసుక ట్రాక్టర్లు ను రాకుండా చూడాలని పంట పొలాలను కాపాడాలని రెవెన్యూ శాఖ అధికారులకు చేతులెత్తి ముక్కి చెప్పిన చెవిటి వాడి ముందు శంఖం ఊదిన చందంగా రెవెన్యూ అధికారుల తీరుతుందని రైతులు నిట్టూరుస్తున్నారు.

మా పొలాల గుండా ఇసుకను తోలమని ఎవరు అనుమతులు ఇచ్చారని అడుగగా, రెవెన్యూ శాఖకు చెందిన పెద్ద అధికారి మా వెనుక ఉన్నాడు. రెవిన్యూ శాఖకు సంబంధించిన అన్ని అనుమతులు మా దగ్గర ఉన్నాయి అని రైతులను బెదిరింపులకు పాల్పడుతున్నారు.అశ్వాపురం మండలంలోని ఓ కమ్యూనిస్టు పార్టీకి చెందిన నాయకుడు పేరు చెబుతూ అక్రమ తోలకాలు నిర్వహిస్తున్నారు ఇసుక మాఫియా... ఎక్కడికి ఇసుక తోలుతున్నారు అని ప్రశ్నిస్తే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అని చెబుతూ, అనధికారికంగా హెవీ వాటర్ ప్లాంట్ కు ఇసుకను తరలిస్తున్నారని రైతులు చెబుతున్నారు. చింతిర్యాల గోదారి రేవు నుండి అక్రమ ఇసుక బందు కావడంతో అశ్వాపురం మండలంలోనీ అన్ని గ్రామాల నుండి అక్రమ ఇసుక ట్రాక్టర్లు మా గ్రామం మీదుగా ఇసుకను తరలిస్తూ మా బ్రతుకులు దుమ్ములో కలిసేలా చేస్తున్నారని రైతులు గ్రామస్తులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కనీసం దుమ్ము ఎగసి పడకుండా రోడ్లపై నీళు చల్లాలని చెప్పిన దున్నపోతు మీద వాన పడ్డ చందంగా పట్టించుకున్న పాపాన పోవట్లేదని చెబుతున్నారు రైతులు ఇదిలా ఉండగా మరోపక్క రామవరం ఇసుక ర్యాంపు నుండి కూడా సరైన అనుమతి పత్రాలు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా లారీలు మా పొలాల గుండా వెళ్తుండడంతో వెలువడే దుమ్ము కారణంగా పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రైనీ కలెక్టర్ ఒక్క వారం రోజులు అశ్వాపురం మండలంలో విధులు నిర్వహించడంతో అక్రమ ఇసుక ట్రాక్టర్ల పై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేశారని ఆ ఒక్క వారం రోజులు ఇసుక ట్రాక్టర్లు బంద్ అయ్యాయని కానీ ట్రైనీ కలెక్టర్ వెళ్లిపోవడంతో షరా మామూలుగా ఇసుక దందా మా గ్రామం గుండా మొదలెట్టారని రైతులు తలలు పట్టుకుంటున్నారు. అశ్వాపురం మండలంలోని రెవెన్యూ శాఖ అధికారులకు అనేకసార్లు విన్నవించిన మా సమస్య పరిష్కారం కావడం లేదని అమ్మగారిపల్లి గ్రామ ప్రజలంతా కలిసి మా పంట పొలాలను,ఇండ్లను పశువులను ఈ మహమ్మారి దుమ్ము నుండి కాపాడాలని, అనుమతులు లేని అక్రమ ఇసుక ర్యాంపు మా గ్రామం గుండా నిలిపివేయాలని, అక్రమ ఇసుక ర్యాంపు నిర్వహణకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు,స్థానిక ఎమ్మెల్యే కు సంతకాలు చేసి దరఖాస్తు అందిస్తామని అంతేకాకుండా అక్రమ ఇసుక రవాణాను ఆపాలని లేదంటే అశ్వాపురం మండల రెవెన్యూ కార్యాలయాన్ని మూకుమ్మడిగా గ్రామస్తులం అందరం కలిసి, ముట్టడిస్తామని రైతులు గ్రామస్తులు హెచ్చరించారు.రోడ్లపై విచ్చలవిడిగా అతివేగంతో పదుల సంఖ్యలో ప్రయాణిస్తున్న ఇసుక ట్రాక్టర్ల ను చూసి భయంతో బెంబేలెత్తిపోతున్న వాహనదారులు. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా ఇసుక రాబందులు అధికారుల అండదండలతో అమ్మగారిపల్లి గ్రామం మీద పడి దుమ్ముతో పంట పొలాలను,ఇండ్లను, పశువులను సర్వనాశనం చేస్తుంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, రెవెన్యూ శాఖ, మైనింగ్, ఇరిగేషన్ ,పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, పంట పొలాలు పూర్తిగా పాడైపోతూ రైతుల నోట్లో దుమ్ము కొడుతుంటే సంబంధిత శాఖల అధికారులు చోద్యం చూస్తూ కళ్ళు మూసుకొని నిద్రపోతున్నారా.... అని పర్యావరణ ప్రేమికులు, మేధావులు, గ్రామస్తులు, రైతులు, మండిపడుతున్నారు. ఇకనైనా ఈ అక్రమ ఇసుక దందాను ఆపి అమ్మగారి పల్లి గ్రామ రైతుల పొలాలను, పశువులను, ఇండ్లను దుమ్ము నుంచి రక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ అంకిత్




**జనసముద్రం న్యూస్ మార్చి 6 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**
అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శుక్రవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులను సమగ్ర ప్రణాళికతో అమలు చేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య ఆరోగ్య సేవల విస్తరణ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం తదితర కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా కోతులు, వీధి కుక్కల సమస్యలను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సమస్యల పరిష్కారానికి 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ టాక్స్ వసూళ్లను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. రహదారుల భద్రతను మెరుగుపరచేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందించే భోజన వసతులపై కూడా అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యూరియా ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు బాల్య వివాహాలు బ్రతుకు ఆగం కార్యక్రమం కింద విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు.మహిళా సాధికారత దిశగా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మొక్కలు నాటడం, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల మంజూరు, ప్రతి మహిళను స్వయం సహాయక సంఘ సభ్యురాలిగా చేర్చే కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నింటినీ సమర్థవంతంగా అమలు చేయడానికి సంబంధిత శాఖల అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల అమలును జిల్లా స్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తామని, అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పాల్గొని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

## వివాహ వేడుకకు హాజరైనూతన వధూవరులను ఆశీర్వదించిన.

●సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

**జన సముద్రం ప్రతినిధి పీ శ్రీనివాస్.**
గౌరిపల్లి తండాలో
సీనియర్ నాయకులు కేతావత్ రాజు నాయక్.
కుమార్తె వివాహ వేడుకకు హాజరైన..
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ - సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి .
నూతన వధూవరులను ఆశీర్వదించి,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..

**ఈ కార్యక్రమంలో..**



స్థానిక సర్పంచ్ కళ్యాణ్ నాయక్, ఉప సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంజి యాదవ్,వార్డు సభ్యులు వస్పుల సురేష్,భాస్కర్ మరియు స్థానిక సీనియర్ నాయకులతో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య, విద్య అభివృద్ధి కొరకు సకల సదుపాయాలు కల్పిస్తాం,

●పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 6, 2026:**
ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలలలో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో గల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన బస్సులను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు రేఖ, జగతీ దేవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద పల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. నిధుల నుండి 2 బస్సులు, డి. ఎం. ఎఫ్. టి. నిధుల నుండి 1 బస్సు మొత్తం 80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చి వైద్య విద్య అభ్యసిస్తున్నారని, వైద్య విద్య అనేది ప్రత్యేకమైనదని తెలిపారు. చదువుకోవడం అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఉన్నత చదువులు అభ్యసించి ఆదర్శంగా నిలవాలని, ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవ అందించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం, బెల్లంపల్లి, రేచిని ఇతర ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జిలు, ఇతర అభివృద్ధి కొరకు అనుమతులు పొంది పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తూ అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు నిలుపడం ద్వారా రైల్వే శాఖకు ఈ ప్రాంతం నుండి అధిక ఆదాయాన్ని సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని పటిష్టపరిచి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులు ఏకాగ్రతతో, చిత్తశుద్ధితో చదివి దేశంలో మంచిర్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని, ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయని, తద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థుల కొరకు త్వరలోనే స్పోర్ట్స్ కిట్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.






మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల కొరకు నూతన శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 1 వేయి మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. వైద్య విద్య కొరకు అవసరమైన తరగతి గదులు, ల్యాబ్, మెటీరియల్, ఫ్యాకల్టీ ఇతర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన బస్సులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇటీవల వరుసగా జరిగిన పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల కారణంగా ఆలస్యం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య విద్య ఎంతో ఖర్చుతో కూడుకుందని, అర్హత గల విద్యార్థులకు ప్రభుత్వం విద్య అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య విద్యను పూర్తి చేసి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ ఓ డి శ్రీకాంత్, ఎ. డి. తులసీదేవి, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు గ్రామంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల దివ్య కళ్యాణం





**చింతపల్లి, మార్చి 6: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**
చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం గుట్టపై శివపార్వతుల దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్ట అంతా భక్తులతో కిటకిటలాడగా, శివనామస్మరణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు బారి ఎత్తున తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ప్రతి మనిషి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ఆధ్యాత్మిక భావనతో మానసిక ప్రశాంతతతో పాటు సంతోషకరమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గుట్టపై వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం శివుడు భవానీ సమేతంగా వెలసిన ప్రసిద్ధ శైవక్షేత్రమని తెలిపారు. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సిఐ కి సన్మానం..




**మహేశ్వరం, మార్చి 6, జన సముద్రం న్యూస్:**
మహేశ్వరం పోలీస్ స్టేషన్ కు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సీఐ ఎస్. రాఘవేందర్ రెడ్డిని రామచంద్రగూడ ఉప సర్పంచ్ ఆంగోత్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో సిఐని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్ నాయక్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజల సహకారం ఉండాలని ఆయన సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

# అక్రమ నిర్మాణాన్ని కూల్చేసిన జిహెచ్ఎంసి అధికారులు

- ఎంఈఎస్ హౌసింగ్ కాలనీ అక్రమ నిర్మాణం పై కఠిన చర్యలు
- అక్రమ నిర్మాణానికి చెక్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 06**



మల్కాజిగిరి అల్వాల్ సర్కిల్ పరిధిలో మరోసారి అక్రమ నిర్మాణాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మచ్చ బొల్లారం 133 డివిజన్ లోని ఎం.ఈ. ఎస్ హౌసింగ్ కాలనీలో రహదారి ఆక్రమణకు సంబంధించిన వివాదం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదు ద్వారా బయటపడింది. అనంతరం అధికారులు చేపట్టిన విచారణలో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి లేఅవుట్ మ్యాప్ను మార్పులు చేసినట్లు బయటపడింది. ఈ ఘటనలో సంబంధిత వ్యక్తి 30 అడుగుల రహదారి భాగాన్ని ప్లాట్లో భాగంగా చూపిస్తూ భవన నిర్మాణానికి అనుమతి పొందినట్లు తేలింది. కాలనీలోని ప్లాట్ నంబర్ 10 మరియు 11ల మధ్య ఉ న్న 30 అడుగుల వెడల్పు గల రహదారి భాగాన్ని ఆక్రమిస్తూ భవన నిర్మాణానికి అనుమతి పొందినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ విషయాన్ని ఎం.ఈ. ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలోని పార్క్ స్థలం మరియు రహదారి మార్జిన్ను ఆక్రమించి నిర్మాణానికి అనుమతి పొందారని వారు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. పాత రికార్డులు, సర్వే పత్రాలు, లేఅవుట్ మ్యాపులు మరియు రహదారి మ్యాప్లను పరిశీలించిన అనంతరం అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. సర్వే నంబర్ 163 పార్ట్ ని ప్లాట్ నంబర్ 10 ఉత్తర భాగంలో సుమారు 130 చదరపు గజాల స్థలం 30 అడుగుల వెడల్పు గల రహదారి పరిధిలోకి వస్తుందని అధికారులు నిర్ధారించారు. అదే విధంగా సెక్షన్ 450 కింద సంబంధిత యజమానికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. తన భూమి రహదారి పరిధిలోకి రాదని యజమాని వాదించినప్పటికీ తగిన ఆధారాలు సమర్పించలేకపోవడంతో అధికారులు ఆ వివరణలను తిరస్కరించారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం బిల్డింగ్ అనుమతులను రద్దు చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం అల్వాల్ జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టి రహదారి స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. దీంతో ఎం.ఈ.ఎస్ హౌసింగ్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. “మా రహదారి మాకు తిరిగి దక్కింది” అంటూ కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా చేసిన ఫిర్యాదు ఫలితంగా సమస్య పరిష్కారమైందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేస్తే స్పందన వస్తుందనే నమ్మకం పెరిగిందని వారు తెలిపారు. అల్వాల్లో జరిగిన ఈ ఘటన అక్రమ నిర్మాణాలపై కీలక మలుపుగా భావిస్తున్నారు. ప్రజా రహదారులు, పార్కులు వంటి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే ప్రయత్నాలు ఎవరైనా చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది.

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు: కొత్తగూడెం లీగల్:

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... చుంచుపల్లి మండలం విద్యానగర్ కు చెందిన లాకవత్ సైదులు తన పెద్ద కూతురైన స్నేహా ను క్రితము ఖమ్మం జిల్లా, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామం కట్టుకుంట తండా నివాసి అయిన భూక్య శ్రీధర్ కు ఇచ్చి 2021 జులై 30 న వివాహం జరిపించినారని వారం రోజుల వరకు బాగానే ఉన్నారని భర్త అత్త మామ వేధింపులు భరించలేక ఇంటికి పంపించగా భరించలేక తన ఇంటికి వచ్చిన తర్వాత విషయం సర్ది చెప్పి కుటుంబ సభ్యులతో మాట్లాడి పంపించినారు. అయినా కూడా వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని మూడు నెలల క్రితం మా ఇంటికి వచ్చి ఇంటి వద్దనే ఉంటుందని 2, 23 మే 25 తాను తన భార్య కావేరి కూలి పనులకు వెళ్లారు తన ఇంట్లో తన పెద్ద కూతురు స్నేహ చిన్న కూతురు నీలా కొడుకు డేవిడ్ లను ఇంటి వద్ద ఉంచి వెళ్ళినారూ . 2023 మే 20 న. ఉ 11 గంటల ప్రాంతంలో భూక్య శ్రీధర్ పెట్రోల్ తో వచ్చి తన పెద్ద కూతురు అయిన స్నేహా పై పెట్రోలు పోసి నిప్పంటించాడని తన చిన్న కూతురు నీల పక్కింటి లక్ష్మీనారాయణ సెల్ ఫోన్ ద్వారా తన భార్యతో చెప్పగా తన భార్య తనకు చెప్పినదని కాలిన గాయాలతో పడి ఉండగా ఇంటికి వచ్చి చూసి గాయాల తో ఉన్న నా కూతురూ ను హాస్పిటల్ కు తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేసిన తదుపరి చనిపోయినదని, గార్ల మండలం, పుల్లూరు గ్రామం, కట్టుకుంట తండాకు చెందిన తన భర్త భూక్య శ్రీధర్,అత్త భూక్య అచ్చమ్మ మామ భూక్య బాసు ఏ భాస్కర్ ల పై చుంచు చుపల్లి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే. సుమన్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఇన్స్పెక్టర్ ఏ. రమాకాంత్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షులను విచారించిన విచారించారు. భూక్య శ్రీధర్ పై నేరం రుజువు కాగా అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని యెడల 6 నెలల శిక్ష విధిస్తూ భూక్య అచ్చమ్మ భూక్య బాసు ఏ భాస్కర్ ల పై నేరం రుజువు కానందున కేసు కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ .వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) హెచ్. సి.లు లచ్చా , పి సుమన్ లు సహకరించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆక్షన్ ప్లాన్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

తేది: 06.03.2026 శుక్రవారము రోజున ఉదయం 10-30 గంటలకు మున్సిపల్ కార్యాలయములో సరిత వడ్లూరి, చైర్పర్సన్ గారి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ టి. మనోహర్ గారి ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక” 99 రోజుల ఆక్షన్ ప్లాన్లో భాగంగా తేది: 06.03.2026 నుండి తేది:15.03.2026 వరకు నిర్వహించబడు యాక్షన్ ప్లాన్ వివరములు చదివి వినిపించడం జరిగినది. తదుపరి సమావేమునకు హాజరైన



వారితో ప్రతిజ్ఞ చేయడం జరిగినది. తదుపరి 1వ వార్డు పరిధి పశు వైద్యశాల వద్ద గల జివిపి పాయింట్లను శుభ్రపరచి, చెత్త వేయకుండా ముగ్గు వేయించడం జరిగిదని మరియు ఇట్టి జివిపి పాయింట్ సమీపంలోని ఇంటి యజమానులకు బహిరంగ ప్రదేశములలో చెత్త వేయరాదని, తడి చెత్త, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస, కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, మెప్మా టియంసియం. అనిత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎస్. శివాణి, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. అంజయ్య, మెప్మా ఆర్.పి.లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక పట్టణ ప్రజా ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బండి రమేష్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 7**

హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన ను టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం హైటెక్స్ లోని అమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 8న జరగనున్న భారీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెకు పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. స్థానిక సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాల్సిందిగా కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్యం శ్రీరంగం , గాలి బాలాజీ,తూము వేణు,శేరి సతీష్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి,కొప్పిశెట్టి దినేష్ కుమార్ ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావువి , కృష్ణ రాజ్ పుత్, రంగమోహన్ ,మస్తాన్ రెడ్డి, వినోద్ ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్.



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ను జిల్లా కోర్టు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించినందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ కలెక్టర్ అంకిత్కు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.

# ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి చర్యలు,





## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 6, 2026:**

ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్ కుమార్, 3వ వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయడం జరుగుతుందని, వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రోడ్లు, మరుగు కాలువలు, త్రాగునీటి కొరకు బోర్ వెల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుకు 15 లక్షల రూపాయల చొప్పున అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలపై పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. శంకుస్థాపన చేసిన కార్యక్రమాల పనులను ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను ఓపికగా ఆలకించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, మహిళల ఆర్థిక అభివృద్ధ దిశగా రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హత గల మహిళలకు వచ్చే విడతలో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నగర అభివృద్ధి, డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చెన్నూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసి మోడల్ టౌన్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వాములను చేయడం జరుగుతుందని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని, ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. సి సి రోడ్లు, మురుగు కాలువల పనులను వేగవంతం చేస్తామని, చెన్నూర్ లో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అందరిచే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు.చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో 50 లక్షల రూపాయల నిధులతో ఫంక్షన్ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీనియర్ వీడియో జర్నలిస్ట్ దామోదర్ కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.





**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 7**

కుత్బుల్లాపూర్ జీడిమెట్లలో గుండెపోటు తో మృతి చెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ దామోదర్ మృతి చెందారు .దామోదర్ కి గుండెపోటు వచ్చిన రోజు బిఆర్ఎస్ పార్టీ తరపున ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యేలు కృష్ణారావు, వివేక్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దగ్గర ఉండి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉన్నారు.దురదృష్టవశాత్తు చికిత్సకు స్పందించక మరణించిన దామోదర్ కుటుంబాన్ని గతంలో కేటీఆర్ పరామర్శించారు.. దామోదర్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు కేటీఆర్..

కేటీఆర్ తన వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు..

శుక్రవారం రోజున కేటీఆర్ తరుపున దామోదర్ ఇంటికి వెళ్ళి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందించారు.చనిపోయిన రోజున అంతక్రియల నిమిత్తం లక్ష రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దామోదర్ కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డిని కలిసిన జర్నలిస్టులు..

**మహేశ్వరం, మార్చ్ 6, జనసముద్రం న్యూస్:**



మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సీఐ ఎస్. రాఘవేందర్ రెడ్డి స్థానిక మహేశ్వరం జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఆయన తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కె. జగన్ రెడ్డి, కబీర్, బంటు వెంకటేష్, ఎం. ప్రభాకర్, కొండనిశేఖర్, పులిపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అందుకే నేలపై కూర్చొని తినాలట!

ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! కానీ కుర్చీ కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! కానీ కుర్చీ కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

**కండరాలు దృఢంగా!**

నేల మీద కూర్చొని తినడం చాలా సౌకర్యంగా ఉంటుంది. అలాగే దీనివల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలగిపోయే అవకాశం ఉంటుందట. ఇలా రోజూ కింద కూర్చొని తినడం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్‌గా, దృఢంగా మారతాయి. అలాగే ఈ భంగిమ వివిధ రకాల శారీరక నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.

**జీర్ణక్రియ సాఫీగా..**

కింద కూర్చొని నేలపై ప్లేట్ పెట్టుకుని తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంటున్నారు నిపుణులు. ఈ ప్రక్రియలో భోజనం నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగడం, తిరిగి వెనక్కి రావడం.. ఇలా వెంటవెంటనే చేసే భంగిమల వల్ల ఆహారం జీర్ణం కావడానికి అవసరమైన ఆమ్లాలు శరీరంలో ఉత్పత్తవుతాయట. తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే శరీరానికి కావాల్సిన శక్తి కూడా అందుతుంది.


**బరువు తగ్గచ్చు..**

నేలమీద కూర్చొని భోంచేయడం వల్ల బరువు కూడా తగ్గచ్చట! అదెలాగంటే.. సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నామా? లేదా? అనే విషయం తెలియడానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్స్ అందించే నాడి ఒకటి ఉంటుంది. డైనింగ్ టేబుల్‌పై తినడం కంటే కింద కూర్చొని తినడం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పనిచేస్తుందట! కాబట్టి మనకు సరిపోయేంత ఆహారం మాత్రమే తీసుకుంటాం.. ఫలితంగా బరువును అదుపులో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**బంధాలు పటిష్టం..**


ఒకసారి మీ కుటుంబ సభ్యులందరితో కలిసి హాయిగా కింద కూర్చొని తినండి.. మనసుకు ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే

# ఒకప్పటి ఇంటి పనులే నేటి వ్యాయామాలు



**1. తిరగలి విసరడం**

పూర్వం పొలం నుంచి నేరుగా తెచ్చిన ధాన్యపు గింజలు, కందులు, పెసలు, మినుములు వంటివాటిని తిరగలితో విసిరేవారు. వాటిని పప్పులుగా, పిండిగా మార్చేవారు. ఇందుకోసం కాళ్లు చాచి కూర్చుని, బలమంతా ఉపయోగించి తిరగలిని గుండ్రంగా తిప్పేవారు. దీన్నే 'చక్కీ చలనాసనం' అని పిలుస్తున్నాం. ఇది పొట్ట దగ్గర కొవ్వును తగ్గించి, వెన్నెముకను దృఢంగా ఉంచుతుంది. అదే పిండి రుబ్బడానికి బదులుగా కోర్ రొటేషన్/ఆబ్లిక్ ట్విస్ట్స్ వంటివాటిని ఎంచుకుంటున్నాం. ఈ పని నడుము చుట్టూ ఉన్న కొవ్వుని కరిగిస్తుంది. వెన్నెముక ఫ్లెక్సిబిలిటీని పెంచుతుంది.



**ఒకప్పుడు...**

మహిళలు ఎక్కువగా వంటగదులకే పరిమితమైనా... అదే వారికి జిమ్... ఇంటి వరండాలే వాకింగ్ ట్రాక్.. విసుర్రాయి, రుబ్బురోలు వంటివే డంబెల్స్... ఇవన్నీ కలిపి ఒంటికి శ్రమనందించేవి. దాంతో సహజంగానే వాళ్లు ఆరోగ్యంగా, దృఢంగా ఉండేవారు.

**ఇప్పుడు...**

సౌకర్యాలు పెరిగాయి. చిటికెలో పనులు పూర్తిచేసే గ్యాడ్జెట్లు, మెషీన్లు ఎన్నో వచ్చాయి. దాంతో శారీరక శ్రమ తగ్గింది. అనారోగ్యాలు పెరిగాయి. ఫలితంగా ఫిట్‌నెస్ కోసం... జిమ్‌లకు, యోగా సెంటర్లకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. రకరకాల వ్యాయామాలను సాధన చేస్తున్నాం. అయితే, వాటిని ఎప్పుడైనా శ్రద్ధగా గమనించారా? మన అమ్మమ్మలు, నానమ్మలు అలవోకగా చేసిన ఇంటి పనులే అవన్నీ. ఎందుకిలా? ఇంతకీ ఆ పనులు అందించే ఫలితాలేంటి? ఇప్పుడు వాటినెలా చేయొచ్చు? తెలుసుకుందామా...

మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమూ ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం అంటే జిమ్‌లో చెమటోడ్చడం మాత్రమే కాదు... మన శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవడం. ఇందుకు పాతకాలం ఇంటి పనుల్లో దాగి ఉన్న సైన్స్‌ను అర్థం చేసుకుంటే, ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. అందుకే, ఇప్పుడవి... యోగా మ్యాట్‌పైన, జిమ్ ఫ్లోర్‌పైన, డాన్స్ స్టేజ్‌పైన కొత్త రూపంలో కనిపిస్తున్నాయి. ఇంతకీ అవేంటో తెలుసా...

**2. దంచడం**

అమ్మమ్మల తరంలో ఇంటిల్లిపాదికి అవసరమైన ఆహారం కోసం..రోట్లో పప్పులు, వడ్లు వంటివి వేసి దంచేవారు. ఇందుకోసం బరువైన రోకలిని పైకెత్తి సులువుగా కిందకు దించేవారు. ఈ పనులకు కనీసం గంటైనా సమయం పట్టేది. ఇవి చేతులు, భుజాలకు మంచి వ్యాయామాన్ని అందించేవి. వీటినే ఇప్పుడు వెయిట్ లిఫ్టింగ్ కసరత్తులు అంటున్నారు. స్ట్రెచెస్, బాటిల్ రోప్స్, డంబెల్ ఓవర్‌హెడ్స్ ప్రెస్... వంటివి చేతులు, భుజాల కండరాల దృఢత్వం కోసం చేస్తున్నారు.



**3. ఊడ్చడం- ముగ్గులు పెట్టడం**

ఒకప్పుడు మహిళల దినచర్య... తెల్లవారు జామునే లేచి ఇల్లూ వాకిలీ ఊడ్చడంతోనే మొదలయ్యేది. ఆపై గుమ్మం ముందు కళ్లాపి చల్లి ముగ్గులు పెట్టేవారు. ఇది ఒకరకంగా 'మలాసనం' లాంటిదే. ఇది జీర్ణక్రియకు నడుము కింది భాగాన్ని, కాళ్లను దృఢంగా మారుస్తుంది.

**4. బట్టలు ఉతకడం**

ఇప్పుడంటే వాషింగ్ మెషీన్లు వచ్చాయి కానీ... ఒకప్పుడు అందరం దుస్తుల్ని చేత్తోనే ఉతికేవాళ్లు. ముఖ్యంగా వాటిని బలంగా ఎత్తి బండకేసి కొట్టడం, చేతులతో రుద్దడం, వంగి దుస్తుల్ని నీళ్లల్లో జాడించడం, గట్టిగా పిండి ఆరేయడం వంటి పనులన్నీ శ్రమను కలిగించేవే. ఇలానే 'ఉత్తానాసనం' చేతుల కండరాలకు బలాన్నీ, ఇతర శరీర భాగాలకు స్ట్రెచ్‌నీ ఇస్తుంది.

మరికొన్ని..: స్క్వాట్స్, సిటప్స్‌కి బదులుగా తడిబట్ట పెడితే... కాళ్లు, తుంటి భాగం బలపడతాయి. అలానే ఇప్పుడు నీళ్లు తోడటానికి బావులు లేవు కదా! అందుకే కాసేపు డెడ్‌లిఫ్ట్స్, లాట్ పుల్‌డౌన్... వంటివి చేయండి. వెన్నెముక, భుజాల బలంతోపాటు కోర్ స్టెబిలిటీ మెరుగవుతుంది.

అలాగని... 'ఈ రోజుల్లో మహిళలు ఇంట్లో పనులు చేయడం మానేశారు' అనకండి. స్త్రీలకు కొత్త బాధ్యతలు వచ్చి చేరాయి. పైగా చిన్న కుటుంబాలు... ప్రతి పనికీ గ్యాడ్జెట్ తప్పనిసరి. దాంతో ఫ్లెక్సిబిలిటీ తగ్గి, బరువూ పెరుగుతున్నారు. కాబట్టి ఆ పనులు చేయలేనప్పుడు ఈ వ్యాయామాలు చేయాల్సిందే కదా!



# అగ్రిగోల్డ్ బాధితుల నిరవధిక నిరహార దీక్ష లో పాల్గొన్న కాసా రాంబాబు



**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, మార్చి 6:**
విజయవాడలోని ధర్నాచౌక్ లో జరుగుతున్న అగ్రిగోల్డ్ కంపెనీ బాధితుల నిరవధిక నిరాహార దీక్షలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం చేయాలని, వారి న్యాయపరమైన కోర్కెలను తీర్చాలని కోరారు. ఈ దీక్ష కార్యక్రమంలో పలువురు సీపిఐ పార్టీ నాయకులు, అగ్రిగోల్డ్ బాధితుల అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసిన..
## పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్





**జనసముద్రం న్యూస్, దుర్గి, మార్చి 6:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గిలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని శుక్రవారం పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్, ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు సందర్శించి అక్కడ విద్యార్థులతో,వంట వారితో,వాచ్ మెన్ తో మాట్లాడి మెనూ గురించి ఎంక్వయిరీ చేసి, మెనూ పాటిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు నిద్రించేందుకు వాడే రూమ్స్, వంటగది, కరెంట్ ఫ్యాన్లు,బాత్రూమ్స్ లెట్రిన్స్, వాటర్ సప్లై పరిశుభ్రత అన్నింటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమయంలో విద్యార్థుల తో పాటు,వసతి గృహ సిబ్బంది కుక్,కమాటి,వాచ్ మెన్ ఉన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ' ఓపెన్ హౌస్ ' కార్యక్రమం




**తూర్పుగోదావరి/ సీతానగరం / మార్చి 6/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక పోలీస్ స్టేషన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినిల కోసం 'ఓపెన్ హౌస్' కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రేలంగి శ్రీనివాసరావు విద్యార్థినిలకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, పోక్సో చట్టం మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అలాగే ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అత్యవసర సమయాల్లో 112, సైబర్ నేరాల ఫిర్యాదుకు 1930 నంబర్లను సంప్రదించాలని ఆయన వివరించారు.

## వేసవిలో నీటి ఎద్దడి రానీయొద్దు: ఎమ్మెల్యే బత్తుల



**తూర్పుగోదావరి/ సీతానగరం/మార్చి 6/జనసముద్రం న్యూస్ :**
వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో నిర్వహించిన అత్యవసర సమీక్షా సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. పైప్‌లైన్ మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి, సాగు మరియు త్రాగునీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని,రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల్లోని పలు గ్రామాల్లో బోర్ వెల్స్, ఆర్.ఓ ప్లాంట్లు, మోటార్ల ఏర్పాటుపై తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ పథకం పనితీరుపై ప్రత్యేక నివేదిక సమర్పించాలని సూచించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే బత్తుల సమీక్ష



**తూర్పుగోదావరి / సీతానగరం / మార్చి 6/ జనసముద్రం న్యూస్ :**
రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆర్ అండ్ బి అధికారులు డి ఈ ఈ, ఏ ఈ లతో సమీక్ష నిర్వహించి, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు మరియు భవన మరమ్మతులపై యుద్ధప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన రాజానగరం–గాదరాడ, కాపవరంముగ్గళ్ళ, చినకొండేపూడిచీపురుపల్లి రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలని, అలాగే శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయానికి వెళ్లే రహదారిని విస్తరించి, భక్తుల సౌకర్యార్థం భూగర్భ డ్రైనేజీ సౌకర్యంతో కూడిన ప్రతిపాదనలు రూపొందించాలని, శిథిలావస్థకు చేరిన సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. వర్షపు నీరు కారుతూ రోగులకు ఇబ్బంది కలుగుతున్నందున దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోలీస్ క్వార్టర్స్ నుండి శ్రీరామపురం వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే సూచించారు. ప్రజా భద్రత మరియు రవాణా సౌకర్యాలే లక్ష్యంగా ఈ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.


## కాకరపాడు ఏపీటీడబ్ల్యూజేసీ బాలుర జూనియర్ కళాశాలలో అధికారులపై చర్యలు.



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.ఫిబ్రవరి తేది 6**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కాకరపాడు లోని ఏపీటీడబ్ల్యూ బాలుర జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది సిబ్బందిపై గిరిజన గురుకులం కార్యదర్శి చర్యలు తీసుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న లక్ష్మణుడు మరియు కళాశాలలో ఏఎన్ఎం కమ్ డిప్యూటీ వార్డెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎ.లీలావతిని సస్పెండ్ చేసినట్లు ఎ టి డబ్ల్యూ ఓ క్రాంతికుమార్ తెలిపారు.అదేవిధంగా ఎంపీడబ్ల్యూ ఎ. పద్మావతిని కాకరపాడు కళాశాల నుంచి ఆరకూ వ్యాలీ లోని ఏపీటీడబ్ల్యూ బాలికల జూనియర్ కళాశాలకు బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్ జె. సత్యనారాయణకు ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్ ఎఫ్ సి ఎ ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు.

## మార్చి 26 నుండి ఏప్రిల్ 05 వరకు అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**- ఏప్రిల్ 1న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం**
**- మార్చి 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 6:**
కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 26 నుండి ఏప్రిల్ 05వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి.
ఇందులో భాగంగా ఆలయంలో మార్చి 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 26న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు.
బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయి.
బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :
తేదీ మార్చి 27. 03.2026.
ఉదయం ధ్వజారోహణం (ఉదయం 9.30 నుండి 10.15 గంటల వరకు వృషభ లగ్నం), ఉదయం 11 గం.ల నుండి 12 గం.ల వరకు శ్రీరామనవమి ఆస్థానం, సాయంత్రం 4 గం.ల నుండి పోతన జయంతి, కవి సమ్మేళనం.
రాత్రి శేష వాహనం
28.03.2026.
ఉదయం వేణుగానాలంకారము
రాత్రి హంస వాహనం
29.03.2026.
ఉదయం వటపత్రశాయి అలంకారము
రాత్రి సింహ వాహనం
30.03.2026.
ఉదయం నవనీత కృష్ణాలంకారము
రాత్రి హనుమంత వాహనం
31.03.2026.
ఉదయం మోహినీ అలంకారము
రాత్రి గరుడసేవ
01-04-2026
ఉదయం శివధనుర్భాణ అలంకరణ
మద్యాహ్నం 03.15 గం.లకు కాంత కోరిక, ఎదుర్కోలు ఉత్సవం
సాయంత్రం 06.30 గం.ల నుండి 08.30 గం.ల వరకు శ్రీ సీతారామ కల్యాణోత్సవం
రాత్రి గజవాహనము
02-04-2026
ఉదయం రథోత్సవం
03-04-2026
ఉదయం కాళీయమర్ధనాలంకారము
రాత్రి అశ్వవాహనం
04-04-2026
ఉదయం చక్రస్నానం
రాత్రి ధ్వజావరోహణం.
ఏప్రిల్ 05వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం నిర్వహించనున్నారు.

## మైలవరంలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు.

**మైలవరం మార్చి 6:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
ఎన్టీఆర్‌జిల్లా మైలవరం మండలం మైలవరంలోడ్రగ్స్ పై దండయాత్ర" కార్యక్రమంలో భాగంగా కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ మైలవరం ఏసీపీ వై. ప్రసాదరావు ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని దేవునిచెరువు గ్రామంలో శుక్రవారం ఉదయం "డ్రగ్స్ పై దండయాత్ర" కార్యక్రమంలో భాగంగా విస్తృత స్థాయిలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. మాదకద్రవ్యాల నియంత్రణ మరియు అనుమానితుల కదలికలపై నిఘా పెంచే లక్ష్యంతో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.
ఈ సందర్భంగా గ్రామంలోకి ప్రవేశించే మరియు బయటకు వెళ్లే మార్గాలను నియంత్రించి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు మరియు గృహాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.
తనిఖీలలో భాగంగా సుమారు 56 ద్విచక్ర



వాహనాలు మరియు గంజాయి అనుమానితులకు చెందిన 5 ఇళ్లలో సోదాలు నిర్వహించి వారి వివరాలు సేకరించారు.
అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టి, క్రిమినల్ రికార్డులను పరిశీలించారు.ఏసీపీ మైలవరం వై. ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న "డ్రగ్స్ పై దండయాత్ర" కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.
గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.
తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు.
కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ఉద్దేశ్యం. నేరస్థుల గుర్తింపు మరియు పర్యవేక్షణ
- మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణ
- అనుమానాస్పద కార్యకలాపాల నివారణ
- ప్రజల్లో భద్రతాభావం పెంపు
ఈ కార్యక్రమంలో మైలవరం ఏసీపీ శ్రీ వై. ప్రసాదరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దాడి చంద్రశేఖర్, ఎస్ఐలు మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఎస్ఐలు సుధాకర్, సతీష్, శ్రీను, డబ్ల్యుఎస్ఐ గిరిజామణి మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మామూలు మత్తులో పొల్యూషన్ అధికారులు

**- చోద్యం చూస్తున్న కలెక్టర్, ఆర్ డి ఓ, ఎంఆర్ఓ, మరియు ఏపీఎండిసి అధికారులు..!!**
**- మంగంపేట బైరిటీస్ గనుల నందు ప్రాణాంతకమైన పొల్యూషన్ వస్తున్నా...!! పొల్యూషన్ కంట్రోల్ అధికారులకు ప్రజల ప్రాణాలు పట్టవ..!!**
**- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గోవిందం పల్లి పంచాయతీ బొమ్మ వారం క్రాస్ రోడ్డు హైవే రోడ్డు మీద దుమ్ము, దూళితో వస్తున్న కాలుష్యం అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి అని మండల పార్టీ కార్యదర్శి చింతలపూడి నాగమ్మ ఆధ్వర్యంలో చీపిరి కట్టలతో రోడ్డు మీద దుమ్ము తోస్తూ రాస్తారోకో చేయడం ...**



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 7**
**జనసముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లిమండలంమంగంపేటగ్రామపంచాయతీ నందు ఏపిఎండిసి నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ..
గోవిందం పల్లి పంచాయతీలో చెన్నకేశవస్వామి దేవాలయం దగ్గర మంగళంపల్లి క్రాస్ రోడ్డు నుండి. బొమ్మవరం క్రాస్ రోడ్డు నుండి. కట్ట పుట్టాలమ్మ దేవాలయం వరకు దుమ్ము. ధూళి ఎక్కువ కావడంతో ఎక్కువ యాక్సిడెంట్లు జరిగి ప్రజల ప్రాణాలు గాల్లో కలసి పోతున్నాయి, అలాగే గోవిందం పల్లి గ్రామప్రజలు దుమ్ము. ధూళి వలన అలర్జీలు, టీబీ, ఊపిరితిత్తుల వ్యాదులతో, మరియు కొత్త కొత్త జబ్బులు వస్తూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా ఇంకా చాలా మంది హాస్పిటల్ పాలై లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుంటూ అప్పులు బాధలతో తట్టుకోలేక నానా ఇబ్బందులు పడుతున్న కూడా ఏ ఒక్క అధికారి కూడా పొల్యూషన్ నుండి గ్రామ ప్రజలను పట్టించుకున్నటువంటి పాపాన పోలేదని అన్నారు.
ఈ ప్రాణాలు పోవడానికి కారణం కేవలం ఏపీఎండీసీ సంస్థ నుండి ముగ్గురాయి ని డిస్పాచ్ చేస్తున్న లారీ లు ఈ టిప్పర్స్ అన్నియు ఒక్క రోజుకు వేల తిప్పర్స్ ఈ రహదారిలో తిరిగిన కారణంగా విపరీతమైన దుమ్ము, దూళి తో గాలి కాలుష్యం అవుతుంది ముఖ్యంగా ఈ గ్రామాల మధ్యలో ఉన్న యంప్రదా కంపెనీ కి ఒక్కరోజుకు సుమారు ఏపీఎండిసి నుండి వారి కంపెనీకి సుమారు 5000 మెట్రిక్ టన్నులు.బేరైటీస్ రాయి డిస్పాచ్ అవుతున్నది, అలాగే జింపెక్స్.రాందాస్. మరియు చిన్న చిన్న కంపెనీల వారికి 5000 మెట్రిక్ టన్నులు ఒక్క రోజు డిస్పాచ్ అవుతుంది అంటే మొత్తం ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నులు ఏపీఎండిసి నుండి హైవే రోడ్డు మీదుగా పల్లెల్లోకి దాదాపు 200 టిప్పర్లతో రవాణా చేస్తున్నారు,ఒక్క టిప్పర్ 18 టన్నులు తీసుకుని వెళ్తుంది అంటే ఎన్ని సార్లు 200 టిప్పర్లు తిరిగితే ఒక్క రోజుకు 10 వేల టన్నులు డిస్పాచ్ జరుగుతుంది ఆలోచించాలి, ఇవే కాకుండా పక్క రాష్ట్రాలకు పోయే ట్రాలీలు దాదాపు 100 మొత్తం 300 వరకు వాహనాలు ప్రతిరోజు
తిరుగుతూ ఉంటాయి కనీసం ఈ కంపెనీల వారు ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా కనీసం వాటర్ రోడ్డుమీద కొట్టకుండా రవాణా చేయటం వలన దుమ్ము. ధూళి ఎక్కువ కమ్ముకోవడంతో ఈ యాక్సిడెంట్లు జరుగుతున్నాయి అన్నారు. గ్రామ ప్రజలకు దుమ్ము.ధూళి వలన జబ్బులు వచ్చి హాస్పిటల్ లో లక్షలు ఖర్చు పెట్టుకుంటున్నారు ఈ విషయాలను ఏ ఒక్క అధికారులు కూడా పట్టించుకోని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. పొల్యూషన్ కి సంబంధించినటువంటి అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా ఆయా కంపెనీల కాడ ముడుపులు తీసుకుని పోతూ ప్రజలను పట్టించుకోకుండా ఉండడం వలన ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఏపీఎండిసి యాజమాన్యం అయినా. పొల్యూషన్ అధికారులైన అయినా దీనిపై స్పందించి ప్రజలను జబ్బుల నుండి కాపాడి. వాహనదారులను యాక్సిడెంట్లో నుండి కాపాడవలసినదిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా మేము కొన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారిని. పొల్యూషన్ వారిని. ఏపీ ఎండిసి యాజమాన్యాన్ని కోరుచున్నాము. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను కలుపుకొని ప్రజాసంఘాల వారిని కలుపుకొని గ్రామ ప్రజలకు. వాహనదారులకు న్యాయం జరిగేంత వరకు జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని పై అధికారులకు హెచ్చరిక చేస్తున్నాము అని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి.
రైల్వే కోడూరు పార్టీ కార్యదర్శి దార్ల రాజశేఖర్. పుల్లంపేట మండల కార్యదర్శి ఆర్ చల్పన్ కుమార్. బి కే యం యు కోడూరు నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య. డి హెచ్ పి ఎస్ కోడూరు ఏరియా కార్యదర్శి ఎం శివయ్య.
డి హెచ్ ఎస్ జిల్లా నాయకులు డి నాగేశ్వరరావు. కే గోపాల్. ఎం రోజమ్మ. ఎం వెంకటరమణ. సుబ్రహ్మణ్యం. ఏఐవైఎఫ్ కోడూరు నియోజకవర్గం కార్యదర్శి నరసయ్య

## అడవులకు నిప్పు పెట్టొద్దు-గ్రామస్తులకు అవగాహన కల్పించిన అటవీ శాఖ.

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.ఫిబ్రవరి తేది 6**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం చిట్టెంపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని గోపవరం గ్రామంలో అటవీ శాఖ అధికారులు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అడవులకు నిప్పు పెట్టకూడదని ప్రజలకు సూచించారు.
చింతపల్లి ఫారెస్ట్ డివిజన్‌కు చెందిన సెక్షన్ గార్డ్ వరహాలు బాబు, వినోద్, డౌనూరు సెక్షన్ గార్డ్ సుమిత్రగోపవరంగ్రామాన్నిసందర్శించి గ్రామస్తులతో సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో చిన్న మంట కూడా పెద్ద అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని,అడవులకు నిప్పు పెట్టడం వల్ల అడవిలో నివసించే జంతువులు,పక్షులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని,అలాగే విలువైన చెట్లు మరియు సహజ సంపద నాశనం అవుతాయని వివరించారు.అడవులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని,అడవులకు వెళ్లే సమయంలో ఎవరూ మంటలుపెట్టకూడదని,అటవీసంపదనుసంరక్షించడ



ంలో గ్రామస్తులు సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# మైలవరంలో రేషన్ బియ్యం తరలిస్తున్న వివాహనం సీజ్






**మైలవరం మార్చ్ 6: జనసముద్రం న్యూస్ ప్రతినిధి (జి అశోక్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరంలో రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని సివిల్ సప్లై అధికారులు శుక్రవారం అడ్డుకున్నారు మైలవరం మండలం బాడ్వా టోల్ ప్లాజా వద్ద వాహనాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు ఈ వాహనాన్ని తనిఖీ చేసి 15 టన్నుల రేషన్ బియ్యం ను గుర్తించినట్లు తెలిపారు మైలవరం పోలీస్ స్టేషన్ కి వాహనాన్ని తరలించి కేసు నమోదు చేశారు వాహనం ఎక్కడి నుంచి వస్తుందని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# చింతలపూడి గ్రామంలో హౌసింగ్ పథకాలపై పీడీ పర్యటన.

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.ఫిబ్ర వరి తేది 6**



అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం చింతలపూడి గ్రామంలో హౌసింగ్ పథకాల అమలును పరిశీలించేందుకు హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.బాబు నాయక్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు పీఎం జన్మన్ పథకం కింద మంజూరైన ఇళ్లను ఆయన పరిశీలించారు.
ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులు తప్పనిసరిగా నెల రోజుల్లోపు పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో నెల తర్వాత ఆ ఇళ్లను రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఉమా మహేష్, వర్క్ ఇన్స్పెక్టర్లు గిరీష్, గోవింద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు మరియు హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం లో తహసిల్దార్ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు అని రైతులు కూటమినేతలు ఆగ్రహం వ్యక్తం.



**మైలవరం మార్చి 6: జనసముద్రంన్యూస్ ప్రతినిధి:(జి అశోక్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నంలో తహసిల్దార్ పై రైతులు కూటమినేతలో ఆగ్రహం వ్యక్తం చేశారు తమకు పట్టా దారు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారట తహసిల్దార్ కార్యాలయం ముందు పిఎసిఎస్ చైర్మన్ గరికపాటి శ్రీనివాసరావు మూలపాడు రైతులు నిరసనకు దిగారు ఇబ్రహీంపట్నం తహసిల్దార్, విఆర్ఓ, నరేంద్ర పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారట ఆవేదన వ్యక్తం చేశారు తమకు న్యాయం చేయాలని రైతులు కూటమినేతలు తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు.

# జి కొండూరులో సర్పంచులకు ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ సన్మానం.

**మైలవరం మార్చి 6: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**




ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం లోని జి కొండూరు మండలం వ్యాప్తంగా ఉన్న సర్పంచులకు ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ సన్మానం చేశారు గడిచిన ఐదేళ్ల గ్రామాల అభివృద్ధికి పాలుపంచుకున్న సర్పంచులకు సన్మానం చేయటం ఆనందంగా ఉందని అన్నారు సిసి రోడ్లు డ్రైనేజీలు గ్రామస్థాయి అధికారులను సమన్వయం చేయటంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని వారు ఈ సందర్భంగా కొనియాడారు సర్పంచుల పదవి కాలం ముగియటంతో వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

# మహిళల్లో హైందవ చైతన్యమే లక్ష్యం: కంబాల శ్రీనివాసరావు



**తూర్పుగోదావరి / సీతానగరం / మార్చి 6/ జనసముద్రం న్యూస్ :**
మహిళల్లో హైందవ ధర్మం పట్ల అవగాహన, చైతన్యం తీసుకురావడమే తమ ధ్యేయమని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సీతానగరం మండలం వేలంపేటలో ధన దుర్గ అమ్మవారి జాతరను
పురస్కరించుకుని 'కంబాల కానుక - వనితలకు వేడుక' కార్యక్రమంలో భాగంగా 650 మంది మహిళలకు ఆయన ఉచితంగా పట్టు చీరలను పంపిణీ చేశారు. ఇటీవల మావుళ్ళమ్మ అమ్మవారికి రూ. 10 లక్షల రూపాయలతో తయారు చేయించిన 3.5 కేజీల వెండి కిరీటానికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా చైతన్యం కోసం 'బంగారు వరలక్ష్మి కానుక' ద్వారా బంగారు రూపులు, జాతరల సందర్భంగా పట్టు చీరలు పంపిణీ చేస్తున్నట్లు కంబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపాక వెంకట లక్ష్మీ, ఆళ్ల శివ నాగరాజు, సర్పంచ్ కొండ్రా ముత్యాలు, వలవల రాజా, పెందుర్తి అచ్చుతా రామారావు, సాంబేపు బాలయోగి, తదితరులు పాల్గొన్నారు.

# మరొక ఎన్నికల హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే మద్దిపాటి.

## రోడ్లు పనులు ప్రారంభించిన లంకా సత్యనారాయణ.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 6 ద్వారకాతిరుమల.**
గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారకాతిరుమల మండలం పి.కన్నాపురం గ్రామం నుంచి దాడవల్లి మీదుగా సంద్రగుంట వెళ్లే ప్రధాన రహదారి ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి ఇటీవలే ఎమ్మెల్యే ఉపాధి హామీ నిధులు నుంచి రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. శుక్రవారం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు పనులను ప్రారంభించారు. సందర్భంగా హాయ్ ఆయన మాట్లాడుతూ...



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న లంకా సత్యనారాయణ.

అసలు ఈ రోడ్డు జరుగుతుందా అనే ప్రజల ఆకాంక్షలకు కార్యరూపం ఇచ్చిన ఘనత ఎమ్మెల్యేకి దక్కుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు గ్రామ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు. గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి మేము ఎప్పుడూ ఋణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , గ్రామ పార్టీ అధ్యక్షులు కూరపాటి రమేష్ ,మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్ , స్థానిక నాయకులు ,బాదిన పండు , విరమల్ల సత్యనారాయణ, ముచ్చా శ్రీను,నతనియెలు, ఏడుకొండలు , నాగరాజు గారు,సాయి , రాజేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి సప్తగిరి , గ్రామ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బత్తిన కు పౌర సన్మానం.

## మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బత్తిన

**గోకవరం.జనసముద్రం న్యూస్ మార్చి 06:-**
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణకు పౌర సన్మానం చేశారు. శుక్రవారం మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపాలెం లోని ఆర్ కన్వెన్షన్ హాల్ నందు మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బోడపాటి దాసు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షురాలు జి అర్చన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు ఏనుముల రుక్మిణి, అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యస్. శాంతి బాయి, ప్రముఖ సిద్ధాంతి తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి,న్యాయవాది టి. శోభ, ఎన్. టి. ఆర్. జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ జి అర్చన, ప్రముఖ గాయని యాంకర్ డాన్సర్ స్టేట్ బీకామ్. ఆర్డినేటర్ బి. ఉషారెడ్డి, కాకినాడ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ కె రాజమాణిక్యం,కోడి అబ్రహం, రాజమండ్రి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఎం ఎస్ ఎస్ కుమారి,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పశ్చిమగోదావరి ప్రధాన కార్యదర్శి కె.జయమణి, తూర్పుగోదావరి ప్రధాన కార్యదర్శి బి.సువర్ణవేణి, పశ్చిమగోదావరి అధ్యక్షురాలు డి.చండీరాణి లాంటి వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన సుమారు వందమంది మహిళలను సన్మానించారు. అనంతరం మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగపు ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాస్ ను మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణను మానవ హక్కుల ఫౌండేషన్ లో ఉన్న మహిళలంతా సాలువా కప్పి పూలమాల పూలమాల వేసి కిరీటం పెట్టి పౌర సన్మానం చేశారు.





# విశ్వగురు "ఉగాది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం.

**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా మార్చి 6 ద్వారకాతిరుమల.**
విశ్వవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభావంతులను గుర్తించి వారికి "విశ్వగురు ప్రపంచ రికార్డ్స్", అవార్డ్స్ ద్వారా ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను విశ్వవ్యాప్తం చేస్తున్న విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ, ఈనెల 22వ తారీకున విశాఖపట్నంలోని హోటల్ దశపల్లలో నిర్వహిస్తున్న "2026 ఉగాది పురస్కారాలకు" నామినేషన్లను ఆహ్వానిస్తున్నట్లు .విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు , సి.ఈ.ఓ సత్యవోలు రాంబాబు తెలిపారు.
కవులు,ఆధ్యాత్మికం,చిత్రలేఖనం, మోటివేషన్ ,సాహిత్యం, వ్యవసాయం, సైనికులు , ప్రొఫెషనల్స్, అచివెర్స్, సంగీతం, క్రీడలు, నృత్యం, గానం, చదరంగం, విలువిద్య, నటన, దర్శకత్వం, ఫోటోగ్రఫీ, మిమిక్రీ, మెమరీ స్కిల్స్, భగవద్గీత పఠనం, కథలు చెప్పడం, కథలు రాయడం, కవిత్వం, సమాజ సేవ, సైన్స్ & టెక్నాలజీ, మీడియా ,రక్తదానం, లా & ఆర్డర్, శిల్పం, మల్టీ టాలెంట్, విద్య, వైద్యం ,సాహసం, బాక్సింగ్, మార్షల్ ఆర్ట్స్, వంటి వివిధ విభాగాల్లో నామినేషన్లు చేసుకోవచ్చన్నారు.
దరఖాస్తులను ఈ నెల మార్చి 13న తారీకు లోపు పంపాలన్నారు.. మరిన్ని వివరాల కోసం ఏలూరు జిల్లా కో ఆర్డినేటర్ జాతీయ స్థాయి రోయింగ్ క్రీడాకారుడు ఊదర్ల విజయ్ ను సంప్రదించాలన్నారు .వివరాలకు 99599 71679,75698 70027 నంబర్స్ ని సంప్రదించమన్నారు.




# జీవీఎంసీ రిటైర్మెంట్ కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలి

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,7మార్చి,**
పండు టాకుల పడి గాపులు రిటైర్మెంట్ కార్మికులు దీక్షలు కార్యక్రమం వైజాగ్ గాంధీ విగ్రహం పార్క్ వద్ద నిర్వహించారు జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది యూనియన్ నాయకులు ఆర్ కె ఎస్ వి కుమార్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, టి. నూక రాజు అధ్యక్షులు, మాట్లాడుతూ, ప్రభుత్వం, అప్కోస్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, ఆకాలమరణం చెందిన కార్మికుల బిడ్డలకు ఉపాధి కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, అప్కోస్ వర్కర్‌రికార్డ్స్‌ఎంప్లాయ్ అనే పదం తీసివేయాలన్నారు వెంటనే ఈ కార్మికుల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు.
లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు మరో ఉద్యమానికి నాంది పలుకుతారు అని అన్నారు.



ఇప్పటికైనాపెండింగ్లోఉన్నసమస్యలు పరిష్కరించాలని హెచ్చరించారు గొలగాని అప్పారావు, జే ఆర్ నాయుడు, ముద్దాడ ప్రసాదు , ఓ. అప్పారావు, వెంకట రావు, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# ఆరు కీలక పురోగతి సూచికల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తే అభివృద్ధి సాధ్యం

## నీతి అయోగ్ అధికారి రాధికా మూలే

**లక్కిరెడ్డిపల్లి మార్చి 6 జనసముద్రం న్యూస్**
ఆరు కీలక పురోగతి సూచకల సాధనకు ప్రతిగారి కృషి చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని నీతి అయోగ్ అధికారి రాధిక మూలే పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కోణం పేట అంగన్వాడి కేంద్రం దేవళంపల్లి జడ్పీ హైస్కూల్లోని మరుగుదొడ్లు పరిశు భ్రతకుర్నూతలప్రాథమిక పాఠశాలలోని మరుగుదొడ్లు లక్కిరెడ్డిపల్లె పశు సవర్తక శాఖ ఆఫీసు ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను ఆమె పరిశీలించారు అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం కింద నిర్దేశించిన ఆరు కీలక పురోగతి సూచికలు (కె.పి.ఐ) పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు నీతి అయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆకాంక్షత బ్లాక్ కార్యక్రమం సంపూర్ణత అభియాన్ 2 క్షలో భాగంగా ప్రతి అధికారి పాత్ర తప్పనిసరి అన్నారు.






రైతు సేవా కేంద్రాలను అమలు అవుతున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండి అమలుపరచాలన్నారు ప్రతి అధికారి కృషి ఫలం తోనే దేశం రాష్ట్ర గ్రామ అభివృద్ధి చెందుతుందని అభివృద్ధిలో అందరిదీ కీలకపాత్ర ఉంటుందన్నారు మహిళలకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు 2 ష కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని ప్రతి అధికారి ప్రతి వ్యవస్థ పై దృష్టి సారిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య ఎంఈఓ చక్రినాయక్ సంపూర్ణ అభియోగి మండల కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య సచివాలయ సిబ్బంది అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకార సహకార సంఘం ఎన్నికల వాయిదాపై మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి ఆగ్రహం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:07**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గంలోని రంగంపేట, వెంకటాపురం, సుభద్రంపేట గ్రామాల్లో గురువారం జరగాల్సిన మత్స్యకార సహకార సంఘం ఎన్నికలను అధికార యంత్రాంగం వాయిదా వేయడంపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల కారణం చూపుతూ ఎన్నికలను వాయిదా వేయడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు.
పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ ఎన్నికలు జరపకుండా వాయిదా వేయడం వెనుక అధికార పక్షం ఓటమి భయం కారణమని ఆరోపించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి ఎన్నికలు వాయిదా వేయించారని అన్నారు.
ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించి ఉత్తర్వులు తీసుకొచ్చినట్లు తెలిపారు. దళిత, బీసీ, మత్స్యకార ఓటర్లు తమ సంఘానికి నాయకత్వాన్ని ఎన్నుకునే హక్కును అడ్డుకోవడంప్రజాస్వామ్యానికివిరుద్ధమనిపేర్కొన్నారు.
ఎమ్మెల్యేకు ధైర్యం ఉంటే ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు ముందుకు రావాలని సవాల్ విసిరారు. సార్వత్రికఎన్నికలఅనంతరంనియోజకవర్గం లో తొలిసారి జరగాల్సిన ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నైతికంగా గెలిచిందని అన్నారు.
ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుచరులు విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ దిశగా కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను సూర్యనారాయణరెడ్డి అభినందించారు.





# ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నియమితులైన బత్తుల నానాజీ, కేబుల్ రాజుకు కంబాల అభినందనలు

**గోకవరం జన సముద్రం న్యూస్ మార్చి 06:**

తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరం గ్రామానికి చెందిన బత్తుల నరసింహ రావు (నానాజీ), బరకటి అనిల్ కుమార్ (కేబుల్ రాజు ) భారతీయ జనతాపార్టీ కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నియమితులయ్యారు. వారిని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు,బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం రాత్రి గోకవరం సీఎండీ లే అవుట్ వద్ద శాలువాకప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. బత్తుల నానాజీ, కేబుల్ రాజులకు భారతీయ జనతా పార్టీలో ఈ అవకాశం కల్పించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఎంపీ





పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, రాజమండ్రి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మకి ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు , బీజేపీనాయకులు,కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, సుజాత, దేశాల నరేష్, కందికట్ల మూర్తి, నెల్లి శ్రీను, అధిశేషు, త్రిమూర్తులు, గని రాజు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# కేసాపురం పాలేటమ్మ జాతరలో పాల్గొన్న గడికోట శ్రీకాంత్ రెడ్డి, సుగవాసి బాల సుబ్రమణ్యం

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ మర్చి 6**

చిన్నమండెంమండలంలోని కేసాపురం పాలేటమ్మ జాతరలో శుక్రవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, సెంట్రల్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు సుగవాసి బాల సుబ్రమణ్యం పాల్గొన్నారు. జాతరకు విచ్చేసిన వారికి స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు ఘన స్వాగతం పలికి వారిచేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి,తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ పాలేటమ్మ తల్లి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజ సుభిక్షంగా ,సంతోషంగా ఉండాలని





వారు ఆకాంక్షించారు. వైభవంగా జాతర జరగడం హర్షణీయమన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీవర్ గోవర్ధన్ రెడ్డి,నాయకులు బాబు రెడ్డి,విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్తిమ్మారెడ్డి,ఎంపిటిసి రెడ్డెప్ప,జగదీష్ రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, రామాంజులురెడ్డి, సీతాపతి రెడ్డి,ఆనంద రెడ్డి,రమణ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, డా పెద్దిరెడ్డి, ఖాజాపీర్, ఖాజామొహిద్దీన్, మోహన్, మల్లికార్జున, సుబ్బయ్య, శివారెడ్డి,జేసిబి శేఖర్,దశరథ, నర్సరీ రమణ, చిన్నరుసుపల్లెఅంజి తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానేసి ప్రజల ముందుకు రావాలి : నందిక ప్రమీల సవాల్

**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, మార్చి:07**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో అనపర్తిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి చేసిన ఆరోపణలను తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు నందిక ప్రమీల ఖండించారు. మహిళాశక్తి విసిరిన సవాల్ను తాను హుందాగా స్వీకరించానని, ప్రజల వద్దకు వచ్చి ప్రభుత్వ పథకాలపై చర్చిద్దామని చెప్పినప్పటికీ దానికి సమాధానం ఇవ్వకుండా సూర్యకుమారి వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

తానుమామిడాడగ్రామానికి చెందిన ఆడపడుచునని, తన కుటుంబం నేర్పిన విలువలు తనకు తెలుసని ప్రమీల పేర్కొన్నారు. తల్లి మరణించిన సమయంలో శవం పక్కన పెట్టుకుని రాజకీయాలు చేశానని చెప్పడం పూర్తిగా అసత్యమని ఆమె స్పష్టం చేశారు. తాను వీడియోలో మాట్లాడి విశాఖపట్నానికి వెళ్లిన తర్వాతే తన తల్లి మరణించారని, అక్కడి నుంచి మృతదేహాన్ని మామిడాడకు తీసుకువచ్చామని తెలిపారు. తప్పుడు సమాచారం ఆధారంగా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.



శవ రాజకీయాలు చేయాల్సిన అవసరం తమకు లేదని, అలాంటి రాజకీయాలు తెలుగుదేశం పార్టీకి అలవాటైందని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని చెప్పడం సిగ్గుచేటని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలు గుర్తు పెట్టుకున్నారని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో సేవలు అందిస్తున్న సచివాలయ ఉద్యోగులను గత ప్రభుత్వం నియమించిన విషయం మర్చిపోవద్దని అన్నారు.

వాలంటీర్లకు నెలకు రూ.10 వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి తర్వాత వారిని ఉద్యోగాల నుంచి తొలగించిన ప్రభుత్వం మీదేనని విమర్శించారు.

సూపర్ సిక్స్లో భాగమైన ఆడబిడ్డ నిధి పథకం ఎప్పుడు అమలు చేస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

మామిడాడ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి విషయం తన దృష్టికి నెలక్రితమే వచ్చిందని, ఈలోపల బాలుడి మరణం బాధాకరమని పేర్కొన్నారు. బాలుడి వైద్యం కోసం స్దానిక టిడిపి నాయకులు దగ్గరకు వేళ్ళిన పట్టించుకోలేదుని,అలాంటి వాళ్ళు ఆ ఘటనను కూడా రాజకీయాల కోసం వాడుకోవడం తగదని అన్నారు.

ఇకనైనా అసత్య ప్రచారాలు మానేసి ప్రజల ముందుకు వచ్చి పథకాలపై బహిరంగంగా చర్చకు రావాలని సూర్యకుమారికి సవాల్ విసిరారు. సూపర్ సిక్స్ హామీలలో ఒక్క హామీ అయినా అమలు కాలేదనితేలితే అక్కడికక్కడే ప్రజలకు చెల్లించేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో రాజుపాలెం సర్పంచ్ గుత్తుల పుష్పావతి, పెద్దాడ సర్పంచ్ డోకుబుర్ర మీనాక్షి, పెదపూడి మండలం వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కడియాల భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా చింతపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు

**చింతపల్లి, మార్చి 6: జనసముద్రం న్యూస్ ప్రతినిది**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ముస్లిం కమ్యూనిటీ హాల్లో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో చింతపల్లి సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు హిందూముస్లింలమధ్యసోదరభావాన్ని పెంపొందించి సమాజంలోఐక్యతనుబలోపేతం చేస్తాయని అన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు మసీదులో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి ఉపవాసం విడిపించారు. తరువాత అందరూ కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికార ప్రతినిధి,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి మాట్లాడుతూ నెలవంక కనిపించినప్పటి





నుంచి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన ఉపవాస దీక్షలు పాటిస్తూ అల్లా కృపకు పాత్రులవుతారని తెలిపారు. రంజాన్ మాసంలో పాటించే ఉపవాసం ఆధ్యాత్మిక పరంగా ఎంతో గొప్పదని అన్నారు.

అన్ని మతాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని బోధిస్తాయని, ప్రజలంతా పరస్పర సోదరభావంతో జీవించాలని సూచించారు.

రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాలమధ్యజరుపుకోవాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెహానా సిద్దిక్ , వందనపు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సదానందం, గ్రామ శాఖ గోవిందు రవికుమార్, ముక్తల వెంకటేష్, నరేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు జంగిర్,రియాజ్ పాషా, సదర్ సాబ్ సలీం, అబ్బాస్, జాఫర్, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు సామాగ్రి వితరణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రం న్యూస్ , మార్చి 6:**

తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, విద్యానగర్, కొత్తగూడెం ఆధ్వర్యంలో అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు గారి మనవడు అన్నే నిఖిల్ జన్మదిన సందర్భంగా, సభ్యులు దండమూడి రవీంద్ర,అక్కినేనిమురళీకృష్ణవారిఆర్థిక సహకారంతో రూ.35, 000/- ల విలువైన సామాగ్రిని అంగన్వాడి సెంటర్లకు శుక్రవారం అందించారు.

ఈ సందర్భంగా సుజాతనగర్ మండలం లోని సింగభూపాలెం,పాతఅంజనాపురం,కొత్తఅంజనాపురం గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు, మ్యాట్లు, కార్పెట్లు, రెండు వాటర్ డిస్పెన్సర్లు, పలకలు , బలపాలు, కలర్ పెన్సిల్స్ వంటి సామాగ్రిని అందజేశారు.





అంగన్వాడి సెంటర్లకు టీచర్లకు సామాగ్రిని పంపిణీ చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

అదేవిధంగా ఆయా కేంద్రాల్లో పని చేసే ఆయాలు, టీచర్లకు చీరలను పాత అంజనాపురం లో గల షిరిడీసాయి నిలయం వృద్ధాశ్రమంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామస్థులు, సభ్యులు, ప్రభుత్వ అధికారులుసమక్షంలో వితరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసిల్దార్ వనం కృష్ణప్రసాద్, సిడిపిఓ పద్మశ్రీ, అంగన్వాడి సూపర్వైజర్ మణి, పాత అంజనాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎట్టి నిర్మల, ఉపసర్పంచ్ కొల్లు స్వరూప, ఆశ్రమం నిర్వాహకులు పోటు రాఘవరావు, బసవపూర్ణ దంపతులు, గ్రామస్తులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించిన ముక్కా వరలక్ష్మి రెడ్డి

## ముక్కా వరలక్ష్మి వారికి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చి 06**

ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఈటిమార్పురం గ్రామ ప్రజలు ప్రత్యేక ఆహ్వానం తో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, చెంచులక్ష్మి, మరాట లక్ష్మమ్మ గరుడ శిఖర కలశ ప్రతిష్ఠ మరియు కుంభాభిషేక మహోత్సవాల్లో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి రెడ్డి పాల్గొన్నారు. ముక్కా వరలక్ష్మిరెడ్డి వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.



ముక్కా వరలక్ష్మి రెడ్డి వారు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయంలోప్రత్యేకపూజలునిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.

గ్రామ ప్రజలతో కలిసి మహోత్సవాల్లో పాల్గొని ఆలయ అభివృద్ధి మరియు ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు.

గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు ఎన్. డి. ఏ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి





**అర్ధవీడు మార్చి 6 (జన సముద్రం న్యూస్)**

మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సెక్టార్ సూపర్వైజర్ డి. రమీజాబి సూచించారు. అర్ధవీడు మండల కేంద్రంలోని మైనారిటీ అంగన్వాడి సెంటర్ (కోడ్ నం.140)లో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మహిళలపై జరిగే దాడులను ఎలా ఎదుర్కోవాలి, వాటికి సంబంధించినచట్టపరమైనరక్షణలగురించి వివరించారు. అలాగే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న అనుబంధ పోషకాహారాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు మరియు తల్లులు పాల్గొన్నారు.


# గృహప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ మర్చి 6**

రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం భయ్యా రెడ్డి పల్లెకు చెందిన గడికోట చెన్నారెడ్డి కుమారుడు గడికోట చేన్నకేశవ్ రెడ్డి కడుప ఐటి సర్కిల్ వద్ద నూతన గృహప్రవేశం వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎంపీపీగడికోట ప్రభాకర్ రెడ్డి, గడికోట జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

# వివాహ రిషిప్షన్ వేడుకల్లో గడికోట మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి





**రామాపురం జనసముద్రం న్యూస్ మర్చి 6**

రామాపురం మండలం,రాచపల్లి గ్రామం ఎంపీటీసీ గాలివీటి ద్వారకానాథ్ రెడ్డి కుమారుడు వివాహ రిషిప్షన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిగోట్ట శ్రీకాంత్ రెడ్డి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వారితో మాజీ ఎంపీపీలు గడికోట ప్రభాకర్ రెడ్డి, గడికోట జనార్దన్ రెడ్డి, వెంకటరెడ్డి,జడ్పీటీసి మాసన వెంకటరమణ,సర్పంచ్వెంకటరెడ్డి,పెద్దిరెడ్డి,ఆదినారాయణరెడ్డి, భక్తవస్థలంరెడ్డి,శంకర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ప్రతిభను చాటిన నారాయణ ఈకిడ్జ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, మార్చి:07**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తిలో చిన్నారి విద్యార్థుల్లో ఉన్న బోధన నైపుణ్యాన్ని వెలికితీయాలనే లక్ష్యంతో ఏజీఎం షేక్ అలీషా ఆధ్వర్యంలో నారాయణ ఈకిడ్జ్ బఅ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎంఆర్వో వి. శశిధర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు పలు సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను చార్ట సహాయంతో తమ తల్లిదండ్రులకు సులభంగా వివరించారు. చిన్నారులు ధైర్యంగా, అవలీలగా విషయాలను వివరించడం చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రిన్సిపాల్నందకుమార్విద్యార్థులప్రతిభనుఅభినందించ గా, ఆర్ అండ్ హెడ్ సుష్మిత పిల్లల ప్రదర్శనను చూసి ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, కోఆర్డినేటర్ హరిత, ఉపాధ్యాయ సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొమరిపాలెంలో రూ.75 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:07**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్, డ్రెయిన్ మరియు కల్వర్ట్ నిర్మాణ పనులకు అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.

గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు సులభమవడంతో పాటు పారిశుధ్య సమస్యలు కూడా తగ్గుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల కూటమి నాయకులు, కొమరిపాలెం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,మార్చి,07,2026

# మరుగుదొడ్డి కాంట్రాక్ట్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని.

**- పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ ఆర్టీసీ డిఎం వీరాస్వామి కి వినతి పత్రం అందజేత**

**జనసముద్రం న్యూస్, మాచర్ల, మార్చి 6:**
ఏపీఎస్ఆర్టీసీ మాచర్ల బస్టాండ్ నందు మరుగుదొడ్ల నడుపుతున్న కాంట్రాక్టు సిబ్బంది ప్రయాణికుల వద్ద నుండి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి ని కోరారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లకు సంబంధించి పలు సమస్యలను మాచర్ల ఆర్టీసీ డిఎం వీరస్వామి దృష్టికి ప్రసాద్ తీసుకువెళ్లారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండటం లేదని, వాస్తవంగా మరుగుదొడ్డు లోకి వెళ్లి వస్తే



ప్రభుత్వపరంగా 5 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, దీనికి అదనంగా సిబ్బంది 15 రూపాయలు కలిపి మొత్తం 20 రూపాయలు తీసుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని మరుగుదొడ్లు ఉన్న రూమ్స్ వద్ద బోర్డ్స్ ఏర్పాటు చేసి రేట్లు వివరాలు పెట్టవలసి ఉన్న అవి కూడా ఏర్పాటు చేయలేదని, దీనివల్ల ప్రయాణికుల వద్ద నుండి మరుగుదొడ్లు నిర్వహిస్తున్న కాంట్రాక్టు సిబ్బంది ఇష్టం వచ్చినట్లు డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇదేమని అడిగితే మేము ఇంతే మీరు ఎవరికి చెప్పుకుంటారు
చెప్పుకోమని ప్రయాణికులను బెదిరిస్తున్నారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అవసరమైతే వారి లీజును రద్దు చేయాలని కోరుతూ ఆధారాలతో ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యపై ఆర్టీసీ డిఎం వీరస్వామి సానుకూలంగా స్పందించి మరుగుదొడ్లు నడిపిస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందిపై చర్యలు తీసుకుంటాననిఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని తెలిపారు. ఆర్టీసీ డిఎంకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఇన్చార్జి సైకం కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం

**చింతపల్లి, మార్చి 6: జన సముద్రం న్యూస్ ప్రతినిధి**
చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపైఅవగాహనకార్యక్రమంనిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించి విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలపై వివరంగా అవగాహన కల్పించారు.

**ఈ సందర్భంగా ఎస్సై ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ**
యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రధాన కారణాల్లో మత్తు పదార్థాల వినియోగం ఒకటని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థి దశలో ఉన్న యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి
సారించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని





సూచించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. కొందరు తప్పుదారి పట్టించి యువతను మత్తు పదార్థాల వైపు దారితీసే అవకాశాలు ఉన్నాయని, అలాంటి సందర్భాల్లో వెంటనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.
విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు.
ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాలలో రాష్ట్ర ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి సుడిగాలి పర్యటన

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్, మార్చి 6**
లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడి సెంటర్ల నందు రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి శుక్రవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు ఆయన మాట్లాడుతూ
ప్రతి అధికారి బాధ్యతగా పనిచేస్తే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా గురుకుల పాఠశాల, అంబేద్కర్ ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ లక్కిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత బాలుర పాఠశాల, రామాపురం మోడల్ స్కూల్ ఆయన పరిశీలించారు లక్కిరెడ్డిపల్లె మండలంలో బుద్ధిగంటుపల్లి దగ్గర ఉన్న బాట మాదిగ పల్లె నందు అంగన్వాడి సెంటర్ తనిఖీల్లో రికార్డ్స్ సరిగా లేకపోవడం వలన మెమో జారీ చేశారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అన్ని పాఠశాలలో బాగానే ఉంది ముఖ్యంగా ఏపీ మోడల్ హాస్టల్ లో భోజనాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.
అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న ఉచిత ఆహారాన్ని పిల్లలకు





సక్రమంగాఅందిస్తేపిల్లలు భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్న ఉచిత ఆహారాన్ని పిల్లలకు మెనూ ప్రకారం అందించాలన్నారు అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న ఆహారాన్ని సక్రమంగా అందించాలని ఆయన అన్నారు పిఎం మాతృ వందన అనే పథకం కింద మొదటి కాన్పుకు ప్రభుత్వం 5000 రెండో కాల్పుకు బాలిక అయితే 6000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు పాఠశాలలోని మధ్యాహ్నం భోజన పథకం మెనూ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు.
రాష్ట్రంలో అన్ని పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు రేషన్ షాపులు పరిశీలించామని ఎక్కడైనా లోపాలు ఉంటే వారిని సస్పెండ్ చేయాలని అధికారులకు నివేదన పంపిస్తామని ఈ లోపాలు రాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేస్తే మంచిది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల డిఎం వై సుమతి జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి తేజస్విని ఐసిడిఎస్ పిడి హైమావతి లీగల్ మెట్రాలజీ అధికారి దివ్య తాసిల్దార్ క్రాంతికుమార్ ఆర్ఐ రాజేష్ ఐసిడిఎస్ సిడిపిఓ జుహ్రాబి సూపర్వైజర్లు దాదు బి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వారాల రమేష్ కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పేదలకు అండగా ప్రజా పాలన ప్రభుత్వం..**
**- 47మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి.**

**జనసముద్రం న్యూస్, మార్చి 6,చిగురుమామిడి:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.
శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మండలంలోని 17గ్రామాల నుండి 47మందికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ది ధ్యేయంగా,పేదలకు అండగా ప్రజా పాలన ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.
కల్యాణలక్ష్మి,షాదీముబారక్‌పథకాల్లోఎలాంటిఅవకతవకలకు పాల్పడకుండా అర్హులైన లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు.




కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందాలంటే గతంలో సంవత్సరాలు పట్టేదని, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న తక్కువ రోజుల్లోనే లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయంగా గ్రామాల్లో మహిళలు కృషి చేయాలని కోరారు.
అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ కు వారు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీతహసిల్దార్ స్వరూప రాణి,ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్,గోగురు లక్ష్మీ మురహరి రెడ్డి,కాటం సంపత్ రెడ్డి,కొంకట మౌనిక,జంగ శిరీషవెంకటరమణారెడ్డి,గుళ్ళ రజిత రాజు,అల్లెపు సంపత్, అలువాల శంకర్, సాంబారి భారతమ్మ కొమురయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి,పూదరివేణుగోపాల్ గౌడ్, ఇనుగాల కిష్టారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ గారికి ఘన సన్మానం

**జనసముద్రం న్యూస్ మార్చి 7 హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవి**
హుజూర్‌నగర్‌నియోజకవర్గ పరిధిలోనిపగిడిరాయి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా భజనలు పూజలు నిర్వహించినారు
ఈ కార్యక్రమంలో చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైట్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామి వారి ని దర్శించుకుని
తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం చైర్మన్ తుంతగాని శ్రీనివాస్ గౌడ్ గారికి వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ షాల్వా పూలమాలలతో ఘనంగా సన్మానించినారు.





# రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి పరిధిలోని రుక్మాపూర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో టిఎస్08 ఎఫ్ఎఫ్ 6269 గల ద్విచక్ర వాహనంపై రుక్మాపూర్ నుండి చాకుంట వైపు వెళ్తున్నటువంటి వాహనదారులను చాకుంట క్రాస్ రోడ్ వద్ద కరీంనగర్ వైపు నుంచి ధర్మారం వైపు వెళ్తున్న టిఎస్ 08 ఎఫ్ఎఫ్ 6269 టిప్పర్ వాహనం ఢీ కొట్టడంతో రుక్మాపూర్ గ్రామానికి చెందిన తాటికొండ సాయికిరణ్ వయస్సు 24 సంవత్సరాలు, చిలుక ప్రదీప్ కుమార్, వయస్సు 24 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందారు. టిప్పర్ డ్రైవర్ వివరాలు తెలుసుకోగా ధర్మారం మండలం మల్లాపూర్ కి చెందిన సాయవేణి ప్రవీణ్ గా తెలిసింది అని చొప్పదండి పోలీసులు తెలిపారు
మృతుడు ప్రదీప్ తండ్రి చిలుక రాజేశం పిర్యాదు మేరకు ఇట్టి విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలపడం జరిగింది.

# ఉప్పు వినోద్ ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి పాల్గొన్న మండల అధ్యక్షులు

**- మండల అధ్యక్షులు నిమ్మ రమేష్**
**- గ్రామ సర్పంచ్ తలరి అవినాష్**
**- గ్రామ అధ్యక్షుడు శంకరప్ప**

**(జనసముద్రం న్యూస్ ) మార్చి 6 టేక్మాల్**
కంకోల్ లక్ష్మీ కన్వెన్షన్ లో బోడ్మట్‌పల్లి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప సోదరుడు,ఉప్పు వినోద్, ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నిమ్మ రమేష్,, మునిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్,టేక్మాల్ సీనియర్ నాయకులు,ఆశలీ సాగర్, భక్తుల కిషోర్ బోడ్మట్‌పల్లి గ్రామ సర్పంచ్



తలారి అవినాష్, వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బసవరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సాయి శేష గౌడ్, బోడుమెట్ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారం - జిల్లా జడ్జి పి వసంత్




మహిళా న్యాయవాదులను సన్మానిస్తున్న, బార్ అసోసియేషన్ సభ్యులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ మార్చి 6:**
సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమని, న్యాయరంగంలోమహిళలఎదుగుదలఅభినందనీయమని, జిల్లా జడ్జ్ పి వసంత్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**ఈ సందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ**
"మహిళ ప్రపంచానికి వెలుగు " అనే సందేశంతో, మహిళా న్యాయవాదులను సన్మానిస్తూ, వారి సేవలను కొనియాడారు. మహిళలు న్యాయం, సమానత్వం, ధర్మాన్ని కాపాడే శక్తిగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.
బార్ అసోసియేషన్ 'లక్కినేని' మాట్లాడుతూ మహిళా న్యాయవాదులకుబార్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందిస్తుందని, వారి వృత్తి అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జె. గోపీకృష్ణ, కార్యదర్శి బి. మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, ప్రసాద్, ఆడపాల పార్వతి, కె. చిన్ని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్ట్ విధులు బహిష్కరించి నిరసన




**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి06, జగ్గయ్యపేట నియోజకవర్గం**
నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాది కొండ్రు సందీప్ పై అదేవిధంగా గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాది కామిశెట్టి చెన్నకేశవులు పై పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ, జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.

**ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ**
న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలును విజ్ఞప్తి చేశారు...
ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, దాసరి నాగేశ్వరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు,గోనెల వెంకటేశ్వర్లు, యమ్ . గోపినాధ్, కె . రత్నబాబు, యమ్ . మురళి, బడే జోగింద్ర కుమార్,బూడిద నరసింహ రావు టీ .ఎల్ . నరసింహరావు, యమ్ .ఆంజనేయులు, రావూరి ప్రసాద్, పి .నాగరాజు,గోనుగుంట్ల శ్రీనివాస్ గౌడ్, ప్రతాప రెడ్డి, గురువులు రాజు, డి . వెంకటకృష్ణ,చిన్న గాంధీ,జి .కృష్ణం రాజు అంకమ రాజు, శేష కుమారి, తదితరులు పాల్గొన్నారు...

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram